


ప్రభాత
PRABHATA SURYA
సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
14-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 216

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్

- ఇందులో బిజెపి రాజకీయ కుట్ర దాగి ఉంది
- పునర్విభజనను రాజకీయ పావుగా వాడుకుంటున్న మోడీ
- జనాభా లెక్కల అనంతరం మహిళా బిల్లు అని చెప్పారు
- ఆ మేరకే గతంలో బిల్లు పెట్టి..ఇప్పుడీ హడావిడి ఎందుకు?
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై అనుమానాలు ఉన్నాయి
- 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రలో భాగంగానే ఉత్తరాది సీట్ల పెంపు
- 50శాతం సీట్ల పెంపు ఏ ప్రాతిపదకనో ఎందుకు చెప్పడం లేదు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, ప్రభాత సూర్య :**మహిళారిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంతో రాజకీయ కుట్ర ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2026 జనాభా లెక్కల ప్రకారంమహిళారిజర్వేషన్లబిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉంటామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. హిళలరాజకీయసాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది..

2లో



## ఐటి ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి

ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు ఉండరాదు

ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్న బండి సంజయ్

2లో



## మహిళా రిజర్వేషన్లపై విమర్శలు తగవు

ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందే

డి లిమిటేషన్‌తో ఎవ్వరికీ అన్యాయం జరగదు

సిఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపి డికె అరుణ

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌ను దేశ ప్రజలు స్వాగతిస్తున్నారని ఎన్డీయే కూటమి పార్టీల నేతలే

# ఇరాన్ దిగ్బంధనం!

## జలసంధి బయట అమెరికా దిగ్బంధం

- లోపల దిగ్బంధం విధించిన ఇరాన్
- ఇరాన్ పోర్టులకు వెళ్లే, వచ్చే నౌకలను
- అడ్డుకునేందుకు అమెరికా ఏర్పాట్లు
- జలసంధి దాటి వచ్చేఇరాన నౌకలను
- వస్తే పేల్చేస్తామని ట్రంప్ హెచ్చరిక
- తమ జోలికి వస్తే గల్ఫ్ దేశాల్లో
- పోర్టులకు రక్షణ లేనట్టేన్న ఐఆర్‌జీసీ

ప్రపంచ చమురు వాణిజ్యంలో కీలకమైన హోర్ముజ్ జలసంధి పూర్తిగా దిగ్బంధంలోకి వెళ్లిపోయింది. గల్ఫ్ దేశాల పోర్టులకు రాకపోకలు సాగించే నౌకలను ఇరాన్ ఇప్పటికే నిలిపివేయగా... ఇప్పుడు ఇరాన్ పోర్టులకు రాకపోకలు సాగించే నౌకలను అడ్డగింతకు అమెరికా ఏర్పాట్లు చేసింది.



2లో

## హోర్ముజ్‌పై ట్రంప్ వ్యాఖ్యలు

దిగ్బంధిస్తే తీవ్ర పరిణామాలు..ఘాటుగా హెచ్చరికలుచేసిన ఇరాన్

**టెహ్రాన్, ప్రభాత సూర్య :**హోర్ముజ్‌ను దిగ్బంధిస్తామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక లపై ఇరాన్ మరోసారి ఘాటుగా స్పందించింది. హోర్ముజ్ ఇప్పటికీ తమ నియంత్రణలోనే ఉందని పేర్కొంది.



## శవరాజకీయాలుల్లో జగన్ దిట్ట

తండ్రి చనిపోతే సిఎంకోసం పైరవీలు

మంత్రి అచ్చన్నాయుడు విమర్శలు

**అమరావతి, ప్రభాత సూర్య :**శవరాజకీయలు నెరపడంలో జగన్ దిట్ట అని, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ తన తండ్రి శవం పక్కన ఉండగానే ముఖ్యమంత్రి కుర్చీ కోసం సంతకాలు సేకరించిన ఘనుడని సెటైర్లు గుప్పించారు. ఆయన శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సోమవారం మంగళగిరిలోని

2లో



# పెరగనున్న లిక్కర్ ధరలు!

- పెంచే యోచనలో తెలంగాణ సర్కార్
- ప్రతి రెండేళ్లకు ఒకసారి ధర పెంపు
- గత ఏడాదితో ముగిసిన గడువు
- అధ్యయనానికి ఒక కమిటీ ఏర్పాటు
- వచ్చే నెలలోనే పెంపు నిర్ణయం

**ప్రభాత సూర్య తెలంగాణ బ్యూరో :** తెలంగాణలో మద్యం ధరల పెంపునకు రంగం సిద్ధమవుతోంది. త్వరలో మద్యం ధరలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నెలాఖరు నాటికి ధరలపై ఒక నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పుడు ఉన్న ధరలపై 12 నుంచి 15% వరకు పెంచాలని కంపెనీలు ప్రతిపాదనలు పంపాయి. దానిపై కమిటీ ఒక నిర్ణయం తీసుకోనుంది. ఇప్పటికే బీర్ల ధరలను ప్రభుత్వం పెంచింది. మళ్లీ ఇప్పుడు లిక్కర్ ధరలను పెంచాలని భావిస్తుంది.

2లో

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

చరిత్రాత్మక చట్టానికి నేటితో ఏడాది పూర్తి

- ఏడాదిలో 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన
- 70 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్
- 3.80లక్షలమందికిపాస్‌బుక్‌లజారీ
- పాతసర్వే పద్ధతులకు స్వస్తి- రోవర్లతో సర్వే
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2లో

# కెసిఆర్ పై గురిపెట్టిన సీతక్క!

- అవినీతి ఆరోపణలపై లీగల్ నోటీసులు
- 48 గంటలపాటు డెడ్ లైన్
- బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- తెలంగాణ రాజకీయాల్లో పొలిటికల్ హీట్



# పెరగనున్న లిక్కర్ ధరలు!

(మొదటి పేజీ తరువాయి)

లిక్కర్ ధరలను పెంచే నిబంధన ప్రతి రెండేళ్లకు ఒకసారి ఉందని.. కానీ తెలంగాణలో పెంచి మూడేళ్లు అవుతోందని ప్రభుత్వం చెబుతోంది. తద్వారా ధరల పెంపు ఉంటుందని సంకేతాలు పంపింది.

**మందుబాబులపై భారం..**

ప్రస్తుతం పరిస్థితి చూస్తుంటే వేసవిలో మందుబాబులపై అదనపు భారం పడుతుందని తేలింది. పశ్చిమ ఆసియాలో యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులకు తోడు.. రాష్ట్రంలో మద్యం ధరల పెంపు గడువు ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం పెంపు నిర్ణయాన్ని తీసుకుంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి మద్యం ధరలను సమీక్షిస్తారు. చివరిగా 2023 మే నెలలో ధరలను పెంచినట్లు తెలంగాణ ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. నిబంధనల ప్రకారం గత ఏడాది వేసవిలోని సమీక్ష జరపాలి. మద్యం ధరలను పెంచాల్సి ఉంది. అందుకే మూడు సంవత్సరాలు అవుతున్న దృష్ట్యా మద్యం ధరల పెంపు



అనివార్యంగా మారింది.

**యుద్ధం నేపథ్యంలో..**

పశ్చిమ ఆసియాలో యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా సహజ వాయువు సరఫరా వ్యవస్థ దెబ్బతింది. దీంతో మద్యం సీసాల ఉత్పత్తి ఖర్చులు పెరిగాయి. సరఫరా వ్యవస్థలో అంతరాయాలు ఏర్పడ్డాయి. పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం సహజ వాయువు కొరత వల్ల గాజు సీసా తయారీ యూనిట్లో ఉత్పత్తిని తగ్గించుకున్నాయి. కొన్ని యూనిట్లు పూర్తిగా మూతపడ్డాయి. ఫలితంగా దేశంలోని ప్రధాన గాజు తయారీ కేంద్రాల్లో ఉత్పత్తి ఏకంగా 40 శాతం పడిపోయింది. ఫలితంగా ఖాళీ సీసాల ధరలు 20 శాతం వరకు పెరిగాయి. ఈ అదనపు భారాన్ని భరించలేకపోతున్నామని.. వెంటనే మద్యం ధరలు పెంచాలని డిక్షనరీ యాజమాన్యాలు ప్రభుత్వాన్ని కోరాయి. అందుకే నాకు ప్రభుత్వం ముగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

**ప్రత్యేక కమిటీ ఏర్పాటు..**

ప్రభుత్వం ఓ రిటైర్డ్ జడ్జితో కూడిన జ్యుడీషియల్ కమిటీని నియమించింది. ఆ కమిటీ ధరల పెంపు అంశాన్ని లోతుగా పరిశీలిస్తోంది. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు, మద్యం తయారీ సంస్థల నుంచి వచ్చిన విజ్ఞప్తుల నేపథ్యంలో రాష్ట్రంలో మద్యం ధరల పెంపు ఖాయంగానే కనిపిస్తోంది. అయితే ఈ పెంపును ఐదు స్లాబులుగా విభజించి అమలు చేసే అవకాశం ఉంది. అయితే అన్నింటికీ మించి బీర్ల ధరలు మరోసారి పెరగనుండడంతో వేసవిలో మందుబాబులపై భారం తప్పేలా లేదు.

# మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్

నియోజకవర్గాల పునర్విభజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మత్రులు, ఎంపిలు, ఇతర నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అప్పటికిప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదు.. పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్ సభస్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా చాలా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. మహిళలనాయకత్వంలోపనిచేసిన పార్టీ కాంగ్రెస్.. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లోమహిళలకురిజర్వేషన్లుతీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు..బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలోమహిళారిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదన్నారు. ఇంతకాలం ప్రధాని మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదు. 2023 లో మహిళారిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఇచ్చింది.. 2026 జనాభాలెక్కల తర్వాతగెజిట్ ఆధారంగా మహిళారిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు... 2026జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011జనాభాలెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారు.. 2026జనాభా లెక్కలప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్ సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలుచేయొచ్చన్నారు. ఇకపోతే 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ రిజర్వేషన్లను ఆర్నెల్లలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియ చాలా ప్రమాదకర దిశలో వెళ్తోంది. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం జరిగేలా మోదీ కుట్ర చేస్తున్నారు. కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయి. ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాకపోవడం వల్లే జనాభా విపరీతంగా పెరిగింది.

# ఇరాన్ దిగ్బంధనం!

(మొదటి పేజీ తరువాయి)

దీనితో హోర్ముజ్ జలసంధి పూర్తిగా మూసుకుపోయింది. ఇప్పటివరకు కొన్ని నౌకలైనా బయటికి రాగా.. ఇకపై ఒక్కటీ బయటికొచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఇరాన్ నౌకలు జలసంధి దాటి బయటికి వస్తే పేల్చేస్తామని అమెరికా హెచ్చరిస్తే.. తమ జోలికి వస్తే గల్ఫ్ దేశాల్లోని పోర్టులు వేటికీ రక్షణ ఉండదంటూ ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఘాటుగా స్పందించింది. దీనితో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఏ క్షణంలోనైనా కాల్పుల విరమణ ముగిసి, యుద్ధం మొదలుకావొచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది.

**చర్చలు విఫలం కావడంతో..**

పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇస్లామాబాద్‌లో జరిగిన ఇరాన్ -అమెరికా శాంతి చర్చలు విఫలమైన సంగతి తెలిసిందే. అణు కార్యక్రమాన్ని వదులుకోవడానికి ఇరాన్ అంగీకరించకపోవడంతోనే చర్చల్లో ప్రతిష్ఠంభన ఏర్పడిందన్న ట్రంప్.. హోర్ముజ్ జలసంధిని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. దీనికి సంబంధించి సోమవారం ట్రూత సోషల్‌లో పోస్టు పెట్టారు. ఇరాన పోర్టులకు వెళ్లే, ఆ దేశ పోర్టుల నుంచి వచ్చే నౌకలను సోమవారం సాయంత్రం 5.30 గంటల (అమెరికా కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 10 గంటల) నుంచి అడ్డుకుంటామని పేర్కొన్నారు. అధ్యక్షుడి నిర్ణయానికి అనుగుణంగా పశ్చిమాసియాలోని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటన విడుదల చేసింది. “పర్షియన గల్ఫ్‌తోపాటు గల్ఫ్ ఆఫ్ ఒమనలోని ఇరాన పోర్టులు, తీర ప్రాంతాలకు వెళ్లే, అక్కడి నుంచి బయలుదేరే అన్ని నౌకలను అడ్డుకుంటాం. అవి ఏ దేశానికి చెందినవైనా సరే ఈ దిగ్బంధం వర్తిస్తుంది. హోర్ముజ్ జలసంధి మీదుగా మిగతా గల్ఫ్ దేశాలకు రాకపోకలు సాగించే నౌకలకు ఎటువంటి ఆటంకం ఉండదు. అయితే జలసంధి మీదుగా రాకపోకలు సాగించే అన్ని నౌకలను తనిఖీ చేసి అనుమతిస్తాం. ఈ దిగ్బంధానికి సంబంధించి ఎప్పటికప్పుడు రేడియో ద్వారా వివరాలను ప్రసారం చేస్తాం. ఆ సందేశాలను అనుసరించాలని వాణిజ్య నౌకలకు సూచిస్తున్నాం. గల్ఫ్ ఆఫ్ ఒమన, హోర్ముజ్ జలసంధిలో ప్రయణిస్తున్న నౌకలు అవసరమైతే చానల్ 16 ద్వారా అమెరికా నౌకా దళాన్ని సంప్రదించాలి” అని పేర్కొంది. ఆహారం, మందులు, ఇతర అత్యవసరాలతో కూడిన మానవతా సాయం ఉన్న నౌకలను కూడా తనిఖీ చేస్తామని తెలిపింది.

**గల్ఫ్ దేశాల పోర్టులకు రక్షణ ఉండదు: ఐఆర్‌జీసీ**

తమ జోలికి వస్తే గల్ఫ్ దేశాల్లోని పోర్టులకు రక్షణ ఉండదని, అవసరమైతే వాటిని దిగ్బంధిస్తామని ఇరాన రెవెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) హెచ్చరించింది. హోర్ముజ్‌ను దిగ్బంధించామన్న అమెరికా ప్రకటనపై ఘాటుగా స్పందించింది. అంతర్జాతీయ జలాల్లో నియంత్రణలు విధించడం అక్రమమని, అది దోపిడీతో సమానమని మండిపడింది. “ఇరాన పోర్టుల జోలికి వస్తే.. గల్ఫ్‌లో పోర్టులకు రక్షణ లేనట్టే. పర్షియన గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన ప్రాంతంలో ఉంటే అందరికీ భద్రత ఉండాలి. లేకుంటే ఎవరికీ ఉండదు. హోర్ముజ్ జలసంధికి సమీపంగా ఏవైనా యుద్ధ నౌకలు వస్తే.. కాల్పుల విరమణను ఉల్లంఘించినట్టే..” అని ఐఆర్‌జీసీ స్పష్టం చేసింది. హోర్ముజ్ జలసంధిపై నియంత్రణ, నిర్వహణ కోసం శాశ్వత వ్యవస్థను సిద్ధం చేస్తున్నట్టు తెలిపింది.

## శవరాజకీయాలుల్లో జగన్ దిట్ట

టీడీపీ కార్యాలయంలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డి చరిత్ర ఈ రాష్ట్రానికి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. ఆనాడు జగన్‌కు ఉన్న అధికార దాహం చూసే, ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లు ఇచ్చి వైసీపీ అడ్రస్ గల్లంతు చేశారని అచ్చెన్నాయుడు విమర్శించారు. జనం ఆయనను ఛీత్కరించుకున్నా.. ఇంకా సిగ్గులేకుండా అమరావతిపై అబద్దాలు, మావిగన్ అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారా..? అని ధ్వజమెత్తారు. అమరావతిని అక్షయపాత్రగా మార్చి తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే.. జగన్ అండ్ కో అవినీతికి అది కామధేనువులా కనిపించడం మీ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజలు పెట్టిన వాత ఇంకా పచ్చిగానే ఉందని, అది మర్చిపోయి మాట్లాడితే మళ్లీ అదే గతి పడుతుందని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

## హోర్ముజ్‌పై ట్రంప్ వ్యాఖ్యలు

శత్రువులు ఏ చిన్న పొరపాటు చేసినా ప్రమాదం తప్పదని హెచ్చరించింది. అంతకుముందు ఇరాన్ సైనిక దళం (ఐఆర్‌జీసీ) కూడా ట్రంప్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. హోర్ముజ్ వైపు వచ్చే యుద్ధ నౌకలపై దాడి చేస్తామని హెచ్చరించింది. పౌర నౌకల రాకపోకలకు మాత్రం ఎలాంటి ఇబ్బందీ ఉండదని భరోసా ఇచ్చింది. యుద్ధ నౌకలు వస్తే మాత్రం కాల్పుల విరమణను ఉల్లంఘించినట్టేనని స్పష్టం చేసింది. ఇక యూఎస్‌తో చర్చలు విఫలం కావడంపై ఇరాన్ మంత్రి అరాగ్చీ ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 47 ఏళ్ల తరువాత జరిగిన అత్యున్నత స్థాయి చర్చలకు తాము సదుద్దేశంతో వెళ్లామని చెప్పారు. ఒప్పందం అంగుళం దూరంలో ఉండగా యూఎస్ తన లక్ష్యాలను, ఉద్దేశాలను మార్చుకుందని ఆరోపించారు. మునుపటి అనుభవాల నుంచి ఎలాంటి గుణపాఠాలను అమెరికా నేర్చుకోలేదని అన్నారు. మంచి భావాలుంటే చివరకు మంచే జరుగుతుందని అన్నారు. మనసులో శత్రుత్వం ఉంటే తుదకు అదే మిగులుతుందని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. సోమవారం హోర్ముజ్‌లో నౌకల ట్రాఫిక్ స్తంభించిపోయిందని లాయిడ్స్ లిస్ట్ ఇంటెలిజెన్స్ అనే మారిటైమ్ సంస్థ తాజాగా పేర్కొంది. హోర్ముజ్‌ను దిగ్బంధిస్తామన్న ట్రంప్ ప్రకటన తరువాత నౌకల రాకపోకలు నిలిచిపోయాయని పేర్కొంది. ఎలాంటి ఒప్పందం లేకుండా ఇరాన్‌తో చర్చలు ముగియడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పందించారు. గతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మాత్రం కొనసాగుతోందని అన్నారు.

## ఐటి ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** నాసిక్‌లో జరిగిన 'లవ్ జిహాద్' ఆరోపణల కేసు నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు, వేధింపులు, రహస్య నెట్‌వర్క్‌ల ప్రభావం ఉండకూడదని తెలిపారు. హైదరాబాద్‌లో లక్షలాది మంది ఐటీ ఉద్యోగులు ఉన్నందున వారి పని వాతావరణం కేవలం కెరీర్ అభివృద్ధికి మాత్రమే పరిమితం కావాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి బండి సంజయ్ కొన్ని కీలక సూచనలు చేశారు. అన్ని ప్రధాన ఐటీ కంపెనీల హెచ్‌ఆర్ బృందాలతో తక్షణ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఉద్యోగుల భద్రతపై స్పష్టమైన విధానాలు రూపొందించాలని అన్నారు. ఉద్యోగుల ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ కేసును కూడా దాచిపెట్టకూడదని చెప్పుకొచ్చారు. ఉద్యోగులు కార్యాలయాల్లో స్వేచ్ఛగా, భద్రతతో పనిచేసే వాతావరణం ఉండాలని బండి సంజయ్ కుమార్ సూచించారు. ఏ రకమైన ఒత్తిడి, వేధింపులు, దోపిడీకి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అలాగే, బాధితులు ఒంటరిగా ఉండకుండా వారికి తగిన రక్షణ, మద్దతు అందించాలని సూచించారు. పలువురు ఉద్యోగులు ఇప్పటికే కార్యాలయాల్లో జరిగిన అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక సంకేతాలను ప్రభుత్వం, కంపెనీలు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఐటీ కంపెనీల యాజమాన్యాలు, హెచ్‌ఆర్ విభాగాలు ఉద్యోగుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని బండి సంజయ్ కుమార్ కోరారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా, వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాసిక్ కేసు నేపథ్యంలో వచ్చిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఐటీ రంగ భద్రతపై చర్చను మరింత పెంచాయని తెలిపారు. ఉద్యోగుల రక్షణ, కార్యాలయాల్లో పారదర్శకత, ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం వంటి అంశాలు ఇప్పుడు కీలకంగా మారాయని పేర్కొన్నారు.

## మహిళా రిజర్వేషన్లపై విమర్శలు తగవు

చెబుతున్నారని బిజెపి ఎంపి డికె అరుణ అన్నారు. మహిళా రిజర్వేషన్ అంశానికి ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇస్తూనే డీలిమిటేషన్‌పై విమర్శలు చేస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా విమర్శలు చేయడం సరికాదని ఆమె వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రంగా స్పందించారు. మహిళా రిజర్వేషన్లు, పార్లమెంటు, అసెంబ్లీలలో మహిళల ప్రాతినిథ్యం పెంచడానికి సాయపడుతుందని డీకే అరుణ తెలిపారు. మహిళా రిజర్వేషన్ల అంశంపై రాజకీయం చేయవద్దని ప్రతిపక్ష పార్టీలకు ఆమె సూచించారు. ఈ రిజర్వేషన్ల ద్వారా చట్టసభల్లో మహిళలకు సమాన అవకాశాలు లభిస్తాయని, దీనికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మద్దతును అవసరమని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఇలాంటి చట్టాలు మహిళలకు చాలా మేలు చేస్తాయని ఎంపీ తెలిపారు. రిజర్వేషన్లతో చట్టసభల్లో మహిళల ప్రాతినిథ్యం పెరుగుతుందని డీకే అరుణ అన్నారు. అలానే డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గాల పునర్విభజనపై సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేదన్నారు. తాము కూడా దక్షిణాదిలోనే ఉన్నామని, అన్యాయం జరగనివ్వబోమని చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరుగుతుందని, ఈ ప్రక్రియకు రెండేళ్ల సమయం పడుతుందని అన్నారు. డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్లను రాజకీయం చేయొద్దని కాంగ్రెస్‌ను కోరుతున్నాని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారాన్ని రేవంత్‌కే వదిలేస్తున్నాని కిషన్‌రెడ్డి అన్నారు.

## భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు.

## కెసిఆర్ పై గురిపెట్టిన సీతక్క!

తెలంగాణ రాజకీయాల్లో పొలిటికల్ హీట్. మంత్రి సీతక్క ఏకంగా మాజీ సీఎం కేసీఆర్ కు లీగల్ నోటీసులు పంపించడం సంచలనంగా మారింది. రాష్ట్ర రాజకీయాల్లోనే ఈ ఘటన ప్రకంపనలు రేపుతోంది. గత కొద్దిరోజులుగా గులాబీ పార్టీ సీతక్కను టార్గెట్ చేసుకుంది. ఆమె శాఖలో అవినీతి జరిగిందని చెబుతూ అనుకూల మీడియాతో పాటు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తోంది. దీనిపై ఘాటుగా స్పందించిన సీతక్క తప్పుడు ప్రచారం చేస్తే చెప్పుతో కొడతాను అంటూ గట్టిగానే హెచ్చరికలు పంపారు. అంతటితో ఆగకుండా కెసిఆర్ కు లీగల్ నోటీసులు పంపారు. ఇటీవల అంగన్వాడీ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ స్మార్ట్ ఫోన్లు అందించింది. తక్కువ ధరవి అందించి.. ఎక్కువ కోడ్ చేశారని.. భారీగా నిధులు పక్కదారి పట్టించారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు ప్రకటనలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో సైతం పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. మంత్రి సీతక్క శాఖలో భారీ అవినీతి అంటూ ప్రచారం జరుగుతోంది. దీనిపై ఘాటుగానే స్పందించారు మంత్రి సీతక్క. తనపై తప్పుడు ప్రచారాలు మానుకోకుంటే కచ్చితంగా బుద్ధి చెబుతానని... చెప్పుతో కొడతానని కూడా హెచ్చరికలు జారీ చేశారు. అయినా సరే సోషల్ మీడియాలో వీటిపై తప్పుడు ప్రచారాలు మానడం లేదు. అదేపనిగా ప్రచారం చేస్తుండడంతో మంత్రి సీతక్క మరోసారి స్పందించారు. చట్టపరమైన పోరాటానికి సిద్ధమయ్యారు. గులాబీ పార్టీ సోషల్ మీడియా వేదికగా చేస్తున్న ఆరోపణలు తన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాయని.. దీనికి ఆ పార్టీ అధినేతగా కేసీఆర్ ఏ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మంత్రి సీతక్క లెక్కలతో కౌంటర్ ఇవ్వడమే కాకుండా 48 గంటలపాటు డెడ్లైన్ విధించారు. బహిరంగ క్షమాపణ చెప్పకుంటే పరువు నష్టం దావాతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించారు.

# అక్రమ కేసులకు అదిరేది బెదిరేది లేదు

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు - సట్టు తిరుమలేష్



**రాజపేట, ఏప్రిల్ 13(ప్రభాత సూర్య):** అక్రమ కేసులకు ఆధరం బెదరం సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించడం తగదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సాపురం మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి తోపాటు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎమ్మ భాస్కర్ స్థానిక ఎమ్మెల్యే అక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తే కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ప్రశ్నించే హక్కు ఉందన్నారు. మాకు తెలంగాణ ఉద్యమంలో పెట్టిన కేసులు కొత్తేమీ కావని ఎన్ని కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటామని అదిరేది బెదిరేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడుస్తున్నప్పటికీ ఈ ప్రాంతానికి సాగు నీళ్లు ఇవ్వాలనే సోయిలేని ఎమ్మెల్యే పోలీసులను ఒత్తిడి చేసి బీఆర్ఎస్ నాయకుల పై కేసులు నమోదు చేయమని పురమాయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులను కేసులు పెట్టి భయపెట్టే పనులు మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. గెలిచిన రెండు నెలల నుండి రాజపేట ప్రాంతానికి సాగునీళ్లు అందిస్తామని ప్రగల్బాలు పలికిన నీవు ఇప్పటికే తట్టెడు మట్టిని తీసిన దాఖలాలు లేవన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్, నాయకులు గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్ర గోగుల జస్వంత్, కాకర్ల ఉపేందర్ బొంగోని ఉప్పలయ్య గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, గోపగాని యాదగిరి గౌడ్, దగ్గుల విష్ణు, జూకంటి జానకి రాములు, తుంగ అక్షయ్ కుమార్, తుంగ వేణు, పృధ్వీరాజ్, సతీష్, రాజిరెడ్డి, భరత్, ప్రశాంత్, దుర్గయ్య,గణేష్, హరినాథ్, ఎల్లయ్య, బాలయ్య, అశోక్ రెడ్డి, శ్రీను,రాజు, వెంకట్, నవ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు - సట్టు తిరుమలేష్




**రాజపేట, ఏప్రిల్ 13(ప్రభాత సూర్య):** అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలి రాజాపేట మండలం చల్లూరు గుట్టల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కొనసాగుతున్న మైనింగ్ దందాపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ డిమాండ్ చేశారు. సోమవారం రాజాపేట మండలంలోని చల్లూరు గుట్టల్లో 322 సర్వే నెంబర్లలో కొనసాగుతున్న అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలని స్థానిక తహసీల్దార్ వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఎలాంటి పర్యావరణ అనుమతులు లేకుండానే పకృతి సంపదని కొల్లగొడుతూ కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. రేయింబవళ్లు అక్రమ బ్లాస్టింగ్ పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్న చప్పుళ్ళకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని గుప్పు గుప్పుమని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ మైనింగ్ దందా వెనక ఇంత పెద్దోళ్ళు ఉన్న విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో కూడా చల్లూరు మల్బవాని చెరువులో ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలించి కోట్ల రూపాయల సొమ్ము చేసుకున్నారని, ఈ విషయంపై పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు తిరుమలేష్, మదర్ డే డైరెక్టర్ సంచల భాస్కర్ గౌడ్, నాయకులు గుంటి మధుసూదన్ రెడ్డి, ఎరిగోక జస్వంత్,కాకర్ల ఉపేందర్, బొంగుని ఉప్పలయ్య, నాగిర్తి గోపాల్ రెడ్డి, ఎమ్మా భాస్కర్, పర్యావరణ అనుమతులు, పల్లె సంతోష్ గౌడ్, గోపగాని యాదగిరి గౌడ్,జూకంటి జానకి రాములు, తుంగ అక్షయ్ కుమార్,వేణు,సతీష్, రాజిరెడ్డి, రాముడి, అశోక్ రెడ్డి, భరత్,ప్రశాంత్, హరినాదం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై మర్రిగూడ సర్పంచ్ అవగాహన





మర్రిగూడ ఎస్ఐ గ్రామస్తులచే ప్రతిజ్ఞ

**మర్రిగూడ ఏప్రిల్ 13 ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఈరోజు మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ గారి అధ్యక్షతన రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మర్రిగూడ సబ్ ఇన్స్పెక్టర్ మునగాల క్రిష్ణారెడ్డి గారు మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు జరిగింది ఈ కమిటీలో కార్యదర్శి,అంగడివాడి టీచర్, వార్డ్ సభ్యులు ,యూత్ సభ్యులు ,రిటైర్డ్ ఉద్యోగి ఉంటారని తెలిపారు .కమిటీ సభ్యులు గ్రామంలోని ప్రమాద హాట్‌స్పాట్‌ల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించారు ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాము వాహనాలలో ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరుసీటు బెల్టు తప్పకుండా ధరించాలి. ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని సూచించారు అనంతరం గ్రామస్తులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ బషీరుద్దీన్ పంచాయతీ కార్యదర్శి యూసుఫ్ ,వార్డ్ సభ్యులు కొండాపురం నరేష్,నల్ల చంద్రశేఖర్ గౌడ్ ,ాచీవీఅరుణ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతలపై అవగాహన కల్పించిన, మర్రిగూడ ఎస్ఐ మునగాలకృష్ణారెడ్డి

**మర్రిగూడ ఏప్రిల్ 13 ప్రభాత సూర్య** మర్రిగూడ మండలంలోని రామ్ రెడ్డి పల్లి గ్రామ పంచాయతీ లో సర్పంచ్ లపంగి నరసింహ అధ్యక్షతన సోమవారం రోజున గ్రామపంచాయతీ పాలకవర్గం రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎస్సై మునగాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు మరియు ఎలిమెంట్ లేకుండా లేకుండావాహనాలు నడపరాదు యువత మత్తు పదార్థాలకు బానిసై ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహ ,కార్యదర్శి నజీరా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు





## అల్లందేవిచెర్వు గ్రామంలోని వాహన చోదకులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 13(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల అల్లందేవిచెర్వు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సౌజన్య రాజు గౌడ్ మాట్లాడుతూ మన గ్రామంలో బైకులు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని,కార్లు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,లైసెన్సు లేని మైనర్లకు వారి తల్లిదండ్రులు టూ వీలర్లు,ఫోర్ వీలర్లు ఇవ్వకూడదని రోడ్డు భద్రత విషయంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గ్రామ ప్రజలకు రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించారు, ప్రజలను ఎప్పటికప్పుడు రోడ్డు భద్రత సూత్రాలను పాటింప చేసేందుకు రోడ్డు భద్రత నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది కమిటీ సభ్యులుగా గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్, ఉప సర్పంచ్ ముక్కర్ల కవిత,అంతటి సురేష్ గౌడ్,సుర్వి లింగస్వామి గౌడ్,సుర్వి సురేష్ గౌడ్, ముక్కర్ల స్వామి యాదవ్,వంటల గణేష్ యాదవ్,సుర్వి అలివేలు,సుర్వి లావణ్య,సుర్వి ప్రేమలత లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది తదనంతరం గ్రామ సభకు హాజరైన వారిచేత గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ రోడ్డు భద్రత అవగాహన మీద ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బ్రహ్మచారి,వార్డు సభ్యులు సుర్వి కృష్ణవేణి నరేష్ గౌడ్, సుర్వి లింగస్వామి గౌడ్, గుండు లింగస్వామి గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్,గోధుమ గడ్డ భవాని లింగారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకసేన,సుర్వి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు శంకుస్థాపన చేసిన సర్పంచ్ -చెరుకుపల్లి బీరయ్య



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 13(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కొత్తగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, వీధిలైట్లు, రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి విషయాల పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు తమ చుట్టూ ఉన్న పరిసరాలను, శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సంతోష, ఉప సర్పంచ్ రాచకొండ సాలమ్మ,వార్డ్ మెంబర్లు, గుర్రం రమేష్, బాలగోని మల్లేష్, నీళ్ల అరుణ, రొమ్ముల సత్యం, రాచకొండ మనెమ్మ,గణం శివశంకర్, సుర్కంటి జనార్ధన్ రెడ్డి, గ్రామ ప్రజలు సిరి పంగి బుచ్చయ్య, కొమ్ము మల్లేష్, చెరుకుపల్లి సత్తయ్య, రాచకొండ నరసింహ, నీళ్ల గణేష్ దాసరి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తున్న సర్పంచ్ సౌజన్య రాజుగౌడ్



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 13(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ సరఫరా సమస్యలు అనేకం ఉన్నాయి అందులో ప్రధానంగా ఏదైనా పండుగలు జరిగినప్పుడు లోడ్ ఎక్కువ పడడం వలన గ్రామంలోని కరెంటు వైర్లు వేడెక్కి తెగిపోవడంతో గుండు లింగస్వామి ఇంటి దగ్గర ఉన్న కరెంటు లైన్లు అనేకసార్లు తెగిపడి విద్యుత్తు సరఫరాకు ఆటంకం కలగడమే కాకుండా ప్రజలకు ప్రమాదకరంగా మారిన సంఘటనలు అనేకం గ్రామంలోని ముత్యాలమ్మ గుడి నుండి పాత ఊరుకు వెళ్లే కరెంటు లైన్ లూస్ లైన్ ఉండడం, ఇతర సమస్యలను గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లగా దానికి స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ దివ్య ఆదేశాల మేరకు అల్లందేవిచెర్వు గ్రామ లైన్మెన్ గణేష్ నేతృత్వంలో నూతన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం జరిగింది, దీనితోపాటు మిగతా సమస్యలను కూడా అతి తొందరలో పరిష్కరిస్తామని ఏఈ దివ్య, లైన్మెన్ గణేష్, గ్రామ సర్పంచ్,పాలకవర్గ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముక్కర్ల కవిత స్వామి యాదవ్,వార్డు సభ్యులు సుర్వి కృష్ణవేణి నరేష్ గౌడ్,సుర్వి లింగస్వామి గౌడ్,గుండు లింగస్వామి గౌడ్,అంతటి శివశంకర్ గౌడ్,గోధుమ గడ్డ భవాని లింగారెడ్డి గ్రామ పంచాయతీ సిబ్బంది ఏర్పుల నగేష్ తదితరులు పాల్గొన్నారు




## స్వచ్ఛత కోసం కదిలిన సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు

### పర్యావరణ పరిరక్షణ కు కృషి....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** వారంతా ఉన్నత కుటుంబాలకు చెందిన వారు, సాఫ్ట్ వేర్ ఉద్యోగులు. ఎక్కడో ఏసీ గదుల్లో కూర్చో కుండా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారు. ప్లాస్టిక్ వాడకం పెరిగిపోయి,, ఉన్న చెట్లు తరిగిపోయి పర్యావరణ సమతుల్యత దెబ్బతిని ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడుతున్నాయి. సొసైటీలో తమ వంతు పాత్ర పోషించి పర్యావరణ పరిరక్షణలో పాలు పంచుకుంటున్నారు. ఇంట్రెక్ ఇండియా, వృక్షిత్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో క్లిన్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. ప్రతి శని ఆదివారాల్లో సభ్యులందరూ కలిసి క్లిన్ డ్రైవ్ లో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు ఏరివివేస్తున్నారు.అందులో భాగంగా మియాపూర్, అమీన్ పూర్ చెరువు ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు అక్షిత, రిషిక, రోష్నిత్ లు మాట్లాడుతూ తాము ఒక టీం గా ఏర్పడి 2019 నుండి ఇలాంటి డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ సంస్థ లో 5 వేల మంది సభ్యులు ఉన్నారని, 45 నగరాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పరిసరాల శుభ్రతతో పాటు మొక్కలు నాటుతున్నామని పేర్కొన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని, చెట్లను పెంచుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, చెట్లను పెంచుకోవాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ముందుకు రావాలని అందరం కలిసి మన నగరాలను శుభ్రంగా ఉంచుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో దినేష్ వికాష్ ఆజేష్ శర్మ, భువన్ ఇలస్, మహునా, యష్ రాజ్, లౌకిక్, మౌనిక, హరి ఎం, భువి, కిత్విక, రాకేష్, నివేదిత, జిలేక్, సచిన్, కౌశిక్ మరియు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా అర్హతలను బట్టి ఆర్టిజన్ ఎంప్లాయిస్ కన్వర్షన్ చేసి ఏ పీ ఎస్ ఈ సీ రూల్స్ ను వర్తింపజేసి అమలు చేయాలి..

**భువనగిరి ఆర్టిజన్ ఉద్యోగుల సమ్మె కు మద్దతు తెలిపిన**

**ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు**
**ఆర్.జనార్దన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు..**



**ఆలేరు ఏప్రిల్ 13 ప్రభాత సూర్య:** విద్యుత్ ఉద్యోగులకు విద్యార్హతలను బట్టి ఆర్టిజన్ ఎంప్లాయిస్ కన్వర్షన్ చేసి ఏ పీ ఎస్ ఈ సి రూల్స్ ను వర్తింపజేసి అమలు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజులు డిమాండ్ చేశారు.సోమవారం గత ఆరు రోజులుగా భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రిసిటీ డివిజన్ ఆఫీసు ముందు ఆర్టిజన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపిన ఐ ఎఫ్ టి యు నాయకులు.ఈ సందర్భంగా జనార్ధన్ నాగరాజు మాట్లాడుతూ టీ జీ ఎస్పీ డీ సీ ఎల్ ను టీజీ ఎస్పీ డీ సీ ఎల్ లలో విలీనం చేయాలని, 2016 డిసెంబర్ 4 ముందు అన్ని అర్హతలు కలిగి ఉన్న కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఆర్టిజన్లను గుర్తించాలని, విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న పీస్ రేటు కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని, సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.గృహ జ్యోతి పథకం ద్వారా బతుకు భారమైన బిల్ కలెక్టర్లను ఆదుకోవాలని,కార్మికులకు నెలకు 30 రోజులు పని దినాలు కల్పించాలని, కరెంటు ఉద్యోగులు కోరుతున్న డిమాండ్ లు అత్యంత న్యాయమైన వని, ఇవి వారి జీవన మార్పుకు ఉపయోగపడతాయని అందుకు వెంటనే ఈ డిమాండ్ లను పరిష్కరించాలని కోరారు.విద్యుత్తు రంగంలో అత్యవసర సర్వీసులో కొనసాగుతున్న ఉద్యోగుల సమ్మె పట్ల ప్రభుత్వాలు, కంపెనీలు తగిన విధంగా స్పందించాలని ఇప్పటికే సమ్మె ఆరు రోజులకు చేరుకున్న దృష్ట్యా ప్రజలకు చాలా అసౌకర్యం కలుగుతుందని,ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, నిబద్ధత కలిగి అంకితభావంతో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఊరడి రామచంద్రు, జిల్లా నాయకులు వడ్లకొండ నాగరాజు, ఆర్టిజన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో రెండు దశాబ్దాలు పైగా పార్టీ కోసం మనోహర్ రెడ్డి

## మునుగోడులో ఈసారైనా మనోహర్ రెడ్డి గెలిచేనా!

## మునుగోడు లో గంగిడి మనోహర్ రెడ్డి రెండు దశాబ్దలు గా బిజెపికి సేవలు!

## గంగిడి మనోహర్ రెడ్డి చేసిన సేవలు మునుగోడులో గుర్తించేనా ప్రజలు!






**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 13(ప్రభాత సూర్య):** గంగిడి మనోహర్ రెడ్డి అంటే ఈ పేరు మునుగోడు నియోజకవర్గ ప్రజలకు ,తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యకర్తలకు సుపరిచితుడు గంగిడి మనోహర్ రెడ్డి. డా.మనోహర్ రెడ్డి గంగిడి బీజేపీలో 30 సంవత్సరాలకు పైగా సంస్థాగత అనుభవం కలిగి, విద్యార్థి నాయకత్వం నుంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు, ఎన్నికల నిర్వహణ వరకు నిరంతర సేవ చేశారు. రాష్ట్ర స్థాయి రాజకీయ కార్యక్రమాల ప్రణాళిక, నిర్వహణలో కీలక పాత్ర పోషించి విజయవంతం చేశారు.

**విద్యార్థి & ఏబీవీపీ నాయకత్వం**

- సైఫాబాద్ పీజీ కాలేజ్ ఆఫ్ సైన్స్‌లో స్టూడెంట్స్ యూనియన్ జాయింట్ సెక్రటరీ (1985--86) నుంచి జనరల్ సెక్రటరీ (1986--87) వరకు ఎదిగారు
- జాతీయ కార్యవర్గ సభ్యుడు
- ఏపీ రాష్ట్ర కార్యదర్శి, హైదరాబాద్ నగర అధ్యక్షుడు
- ఉస్మానియా యూనివర్శిటీ క్యాంపస్ ఇన్‌చార్జ్
- 'చలో కాశ్మీర్' ఉద్యమం (1992)కు నాయకత్వం వహించి, శ్రీనగర్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు
- ఈఏఎంసెట్ స్కాం (1992)ను బయటపెట్టి, ఉస్మానియా యూనివర్శిటీ భూముల రక్షణ ఉద్యమానికి నాయకత్వం వహించారు.
- విద్యార్థి ఉద్యమాల కారణంగా రెండుసార్లు జైలుకు వెళ్లి, రెండు సందర్భాల్లోనూ విజయం సాధించారు.
- **ఏబీవీపీ నుండి బిజెపి మునుగోడు నియోజకవర్గం వైపు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి**
- మనోహర్ రెడ్డికి అప్పటి బిజెపి పార్టీ అప్పజెప్పిన బాధ్యత తో 2008 సంవత్సరం నుండి మునుగోడు నియోజకవర్గ బాధ్యతలు తీసుకొని కొన్ని గ్రామాలకు మాత్రమే పరిమితంగా ఉన్న భారతీయ జనతా పార్టీని ప్రతి గ్రామంలో గ్రామ శాఖలు ఏర్పాటు చేసి మారుమూల ప్రతి తండా లో భారత జనతా పార్టీని తీసుకువెళ్లాడు,
- అప్పటికే కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్నా,పాల్వాయి గోవర్ధన్ రెడ్డి అడ్డాగా ఉన్న,మనోహర్ రెడ్డి ధైర్యం తో కమలం జెండా కోసమై తిరగని గ్రామం లేదు ఈయన అడుగు పడని ఊరు లేదంటే నమ్మరు,
- మునుగోడు నియోజకవర్గం అంతా విస్తారంగా తిరిగి గ్రామ శాఖలు ఏర్పాటు చేసి ఎన్నో పోరాటాలు చేశాడు గంగిడి మనోహర్ రెడ్డి,
- రెండు దశాబ్దాలు గా పార్టీ కార్యకర్తలకు నేనున్నాను అంటూ అండగా ఉంటూ కార్యకర్తలు ఎదుగుదలలో క్రియాశీలకంగా వ్యవహరించాడు,ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తనదైన ముద్ర వేస్తూ ఎంతోమందికి పార్టీ లో రాష్ట్రస్థాయిలో బాధ్యతలు పొందేలా చేశాడు, గ్రామాలలో స్థానికంగా బిజెపి పార్టీ బలపడేటట్టు నాయకులను కార్యకర్తలను ప్రోత్సహించి కమలం జెండా పట్టేలా ముందుండి నడిపించాడు మనోహరుడు,
- మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో స్థానిక ఎన్నికలలో నిలబడేలా ప్రోత్సహించారు.
- మనోహర్ రెడ్డి పిలాయిపల్లి కాలువ ద్వారా మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్, నారాయణ్‌పూర్ మండలాల్లోని గ్రామాలకు సాగునీరు రావడానికి పోరాటం చేశారు.
- నక్కలగండి ప్రాజెక్టు ద్వారా చర్లగూడెం రిజర్వాయర్ నుండి మునుగోడు నియోజకవర్గానికి నీరు రావాలని ప్రాజెక్టుని త్వరగా పూర్తి చేయాలని ఎన్నో ధర్నాలు నిర్వహించారు.
- మునుగోడు నియోజకవర్గ చేనేత సమస్యలపై పోరాటాలు నిర్వహించారు,
- కరోనా మహమ్మారి సమయంలో మునుగోడు నియోజకవర్గంలోని వేల పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు దగ్గరుండి పంపిణీ చేశారు.
- బీజేపీ నల్గొండ జిల్లా కార్యాలయ నిర్మాణాన్ని పర్యవేక్షించి, రాష్ట్రంలో ఉత్తమ కార్యాలయాలలో ఒకటిగా నిలిపారు.
- బిజెపి జాతీయ అధ్యక్షులు అమిత్ షా, వెంకయ్య నాయుడు, స్వర్గీయ సుష్మా స్వరాజ్, జె.పీ. నడ్డా ను నియోజకవర్గంలో ఆహ్వానించి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.
- ఒక చక్కటి ప్రణాళికతో మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేద్దామని ,ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని 2009 లో మునుగోడు నియోజకవర్గంలో పోటీ చేస్తే ఓటమి ఎదురైనా,2014 లో నిరాశ వహించిన 2018లో ఇలా ప్రతిసారి పార్టీ అప్పజెప్పిన బాధ్యతతో ప్రయత్నించిన పరాభావం ఎదురైన మునుగోడు నియోజకవర్గాన్ని వదలలేదు, కార్యకర్తలకు అండగా నిలబడ్డాడు.
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యేగా రాజీనామా చేసి బిజెపిలోకి వచ్చాక కూడా పార్టీ చెప్పిన బాధ్యతతో రాజగోపాల్ రెడ్డికి అండదండగా నిలిచి ఉప ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించాడు.
- 2023 సాధారణ ఎన్నికల్లో కూడా చలమల్ల కృష్ణారెడ్డి బిజెపి లోకి వచ్చి పోటీ చేస్తే పార్టీ నిర్ణయం ప్రకారం పూర్తిగా సహకరించి గ్రామ గ్రామనా తిరిగాడు,
- ప్రజాసంగ్రామ యాత్ర ప్రముఖ గా సమర్థంగా యాత్ర నిర్వహించి బిజెపి రాష్ట్రంలో బలమైన శక్తిగా ఎదిగేలా
- బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు అయ్యాక ప్రజా సంగ్రామ యాత్ర ప్రముఖ్ గా బాధ్యతలు తీసుకొని భాగ్యనగర్ నడిబొడ్డున పాతబస్తీ లో బారి బహిరంగ సభ నిర్వహించి, గ్రామ గ్రామనా రాష్ట్రమంతా పాదయాత్ర తో కాషాయ పార్టీ నీ రాష్ట్రంలో బిజెపి అధికారంలో వచ్చేలా పార్టీ ఇచ్చిన బాధ్యతను సమర్థంగా నిర్వహించాడు,
- అప్పటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ అప్పజెప్పిన ప్రతి కార్యక్రమాలను విజయవంతం చేశాడు గంగిడి మనోహర్ రెడ్డి,
- తెలంగాణ ఉద్యమ సమయంలో కిషన్ రెడ్డి నిర్వహించిన తెలంగాణ పోరు యాత్రలో ఆయన వెంటే నడిచాడు.
- ఈసారి మునుగోడులో కమలం జెండా ఎగిరేనా!
- స్థిరంగా మునుగోడు నియోజకవర్గంలో పార్టీ క్యాడర్ను పెంచుకుంటూ
- చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 3 ముగ్గురు కౌన్సిలర్ల విజయంలో
- మొన్నటి స్థానిక ఎన్నికలలో 12 మంది సర్పంచులు గెలిచేలా ఉప సర్పంచ్లు గెలిచేలా ,వార్డు మెంబర్లు గెలిచేల కీలకంగా వ్యవహరించాడు,
- ఇలా దశాబ్దాలుగా తన జీవితాన్ని పార్టీ కోసం ఒక క్రమశిక్షణ గల పార్టీ కార్యకర్తగా నాయకుడిగా ఎందరికో ఆదర్శంగా ఉండే నాయకుడు గంగిడి మనోహర్ రెడ్డి.
- కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన చేస్తుంది అని చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఈ కమల నాయకుడు అడుగులు ఏ విధంగా ఉంటాయన్నది ఆయన అభిమానులు పార్టీ శ్రేణుల్లో చర్చ! కానీ కమలం జండా సైనికులు మాత్రం ఎలాగైనా ఈసారి కమలం జెండా ఎగరేయాలని మునుగోడు లో పాగా వేయాలని పార్టీ కోసం కృషి చేస్తున్నారు.

# అంబేద్కర్ అందరివాడు...



ఆలేరు ఏప్రిల్ 13 ప్రభాత సూర్య..భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను కొన్ని వర్గాలకే పరిమితం చేస్తూ చూడడం అవగాహన రహిత్యమే కాదు బాధాకరమైన విషయం. దేశంలోని మెజారిటీ ప్రజలకు అంబేద్కర్ గురించి అవగాహన లేకపోవడం వల్లే ఆయనను కొన్ని వర్గాల ప్రతినిధిగా చూస్తున్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఏప్రిల్ 14 ,1891 లో జన్మించారు. ఈయన భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సమరయోధుడు. అంబేద్కర్ రాజ్యాంగం రాశారు. వీధి దీపాల కింద కూర్చొని చదువుకున్నారు. అంటరానితనంతో అవమానాలకు పాలయ్యాడు. దళిత గిరిజనులకు విద్య , ఉద్యోగాలు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.మనలో చాలామందికి తెలుసు. మనదేశంలో బానిసత్వంలో కులం ఇమిడి ఉందని, కుల నిర్మూలన జరగకుండా బానిసత్వం పోదని సూత్రికరించిన అతి కొద్ది మంది మహానుభావుల్లో అంబేద్కర్ ఒకరు. స్వాతంత్ర పోరాటంతో పాటు దేశంలోని మెజార్టీ ప్రజల విముక్తి కోసం పోరాటం సాగించారు అంబేద్కర్. స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలోని బహుజన ప్రజల హక్కుల కోసం, అంటరానితనం నిర్మూలనకు , కుల నిర్మూలన కోసం పోరాటం చేశారు. స్వాతంత్ర పోరాటంలో బహుజన ప్రజలు కలిసి రావాలంటే వారికి హక్కులు దక్కాలంటూ నిలదీసి ఎన్నో హక్కులను సాధించిన యోధుడు అంబేద్కర్. అందుకే ఆయన కొన్ని వర్గాలకు చెందిన వాడు కాదు అందరివాడు అని అంటారు. స్వాతంత్ర్యానికి పూర్వం అందరికీ ఓటు హక్కు ఉండేది కాదు. ప్రభుత్వానికి పన్ను చెల్లించే వాళ్లు, పదవ తరగతి చదివిన వారికే మాత్రమే ఓటు హక్కు ఉండేది. వేల ఏండ్ల నుండి విద్యకు దూరమైన బహుజన ప్రజలకు, స్త్రీలకు ఓటు హక్కు లేని ఆ కాలంలో దేశంలో ప్రతి మనిషికి ఒకటే విలువ ఉండాలనే ఉద్దేశంతో అందరికీ ఓటు హక్కు కల్పించాలని ఉద్దేశంతో బ్రిటిష్ వారితో పోరాడి అందరికీ ఓటు హక్కు కల్పించిన అంబేద్కర్. యుద్ధాల్లో నెత్తురుపారించి సాధించే విజయం కన్నా ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా ఓటుతో ఎక్కువ సాధించవచ్చు అని, తరతరాలుగా



అణిచివేయబడ్డ బహుజన వర్గాల విముక్తి ఓటు హక్కుతోనే సాధ్యమన్న అంబేద్కర్. అంబేద్కర్ ఆచరణాత్మక ఉద్యమం చేశారు. ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం చేసే అవకాశం ఉన్న పీడిత వర్గాల విముక్తి అణగారిన వర్గాల హక్కుల కొరకు తన జీవితాన్ని త్యాగం చేశారు. తన కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉందని తెలిసి కూడా అణగారిన వర్గాల విముక్తి కోసం తన ప్రయాణం కొనసాగించి త్యాగధనుడయ్యారు. ఇండిపెండెంట్ రిపోర్టర్ గుండు మధుసూదన్.

# అట్టడుగు వర్గాలకు విద్యే ఆయుధం:అంబేద్కర్

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 13(ప్రభాత సూర్య):** అతను పుట్టకుండా ఉండి ఉంటే ఈ మాట ఊహించడానికే కష్టం. జాతి మొత్తం ఎక్కువలు,తక్కువ లతోని నిండిపోయేది. బానిసత్వం అట్లనే ఉండిపోయేది. బడుగు, బలహీన వర్గాల బతుకులు మారకుండాపోయేవి. ఒక్క మాటలో చెప్పాలంటే మనుషులు మనుషుల్ల బ్రతికే అవకాశమే లేకుండాపోయేది. కుల, మత,భేదాలు లేని జాతి కోసం జీవితాంతం పోరాడిన గొప్పోడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. చదువుకోవాలంటే కులం అడ్డమొచ్చింది. మంచినీరు త్రాగాలి అంటే జాతి అడ్డు పడ్డది. పనులు చేసే కాడ దండం పెట్టుడుకాడ, ఇది గది అని లేదు, అన్ని జాగల్లా అప్పట్లా తక్కువ కులపోళ్ళకు కులమే నరకం చూపించ్చేటిది. 1891 ఏప్రిల్ 14న తక్కువ కులంగా ముద్రపడిన మహర్ కులంలో పుట్టిననాడు అంబేద్కర్. మిగతా వాళ్ల లెక్కనే అంబేద్కర్ కూడా చిన్న వయసులోనే మస్తు బాధలు పడ్డాడు. అయితే అందరిలెక్క అంబేద్కర్ భేదిరిపోలే తన లెక్క ఎవరు బాధపడొద్దని, తక్కువ కులంలో పుట్టెటోళ్ళ భవిష్యత్ మంచిగా ఉండాలని ఆలోచించాడు. ముంబైలోని హెల్ఫిన్ స్టోన్ హైస్కూల్‌లో చదివినప్పుడు, కుల పిచ్చి ఎట్లుందో అంబేద్కర్ కి అర్థమైంది. అంటరాని కులంలో పుట్టినటువంటి అంబేద్కర్ ని క్లాస్ రూమ్ లోకి కూడా రానియ్యాలే, బయటనే ఉండి పాఠాలు విన్న అంబేద్కర్, చదువులో ఎప్పుడూ టాపర్ వచ్చేటోడు. 1907లో మెట్రిక్యులేషన్ పూర్తి చేసిండూ. 1912 లో ముంబై యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ పట్టా పొందినాడు. తర్వాత బరోడా రాజు సంస్థానంలా ఏడాదిపాటు గుమస్తా గిరి చేసిండు. అప్పుడు అంబేద్కర్ సత్తా ఏందో జనాలకు తెలిసొచ్చింది. అంబేద్కర్ మస్తు తెలివైన వాడని బరోడా రాజు గుర్తుపట్టి పై చదువుల



కోసం అమెరికాకు పంపించిండు. గట్ల కొలంబియా యూనివర్సిటీలో పీజీ,పీహెచ్ డి పూర్తి చేసిండు అంబేద్కర్. తర్వాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో చేరి చదువుకున్నాడు. 1921,1923 ల రెండు డాక్టరేట్లు పొందినాడు. అంబేద్కర్ కు నాలుగు పీహెచ్ డి డాక్టరేట్లు సంపాదించిన గొప్పవాడిగా అంబేద్కర్ పేరు సంపాదించుకున్నాడు. 1926 ల లాయర్ గా ప్రాక్టీస్ మొదలు పెట్టినాడు అంబేద్కర్. అప్పుడే అంటరానితనం మీద మొదటిసారి పిడికిలి బిగించిండూ. బహిష్కృత హితకారిణి సభ అనే సంస్థ ఏర్పాటు చేసి దళితుల అభ్యున్నతి కోసం కష్టపడింద్రూ. అట్టడుగు వర్గాలకు చదువే ఆయుధమని ప్రచారం చేసిండు అంబేద్కర్. అంటరాని కులస్తులుగా ముద్రపడిన వాళ్లందరినీ గుళ్లలోకి తీసుకుపోయిండూ. వాళ్ల మీద ఉన్న నిషేధాన్ని ఎదిరించి చెరువులల్లో మంచినీళ్లు త్రాగేటట్టు చేసిండూ. కులం జులుం మీద తిరగబడ్డాడు అంబేద్కర్. 1936 ల ఇండిపెండెంట్ లేబర్ పార్టీ పెట్టి ముంబయి సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి పోటీ చేసిండు అంబేద్కర్. ఆ తర్వాత ఒక రాజకీయ పార్టీలో చేరి దళితుల గొంతుక వినిపించాడు. తక్కువ కులం వాళ్ళకు ప్రత్యేక నియోజకవర్గాలు కావాలని పట్టుబట్టిండూ. దేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పని చేసిండూ అంబేద్కర్. అదే టైంలో దేశానికి దశ దిశ చూపేందుకు రాజ్యాంగ రచన బాధ్యతలు తీసుకున్నాడు.రాజ్యాంగం రాసిన కమిటీకి చైర్మన్‌గా పనిచేసిండు అంబేద్కర్.బడుగుల బతుకులు మార్చేందుకు ఉద్యోగాల్లో, చదువుల్లో రిజర్వేషన్లు తీసుకొచ్చినాడు.భారత రాజ్యాంగం ఇంత మంచిగా ఉంది అంటే దానికి అంబేద్కర్ తెలివితేటలే కారణమని ఇప్పటికీ గొప్పగా చెప్పుకుంటారు. కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ బౌద్ధమతం తీసుకున్నాడు అంబేద్కర్. బడుగులు, అనగా తొక్కిన వాళ్లందరి బ్రతుకులు మార్చేందుకు జీవితాంతం పోరాటం చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న కన్నుమూశాడు. తాను తీసుకువచ్చిన చైతన్యాన్ని వీలైనంత ముందుకు తీసుకు పొండి, చేతకాకపోతే



అక్కడే వదిలేయండి అంతేగానీ వెనుకకు మాత్రం తీసుకోవద్దని అంబేద్కర్ చెప్పినాడు. గట్ల అంబేద్కర్ నింపిన చైతన్యం కోట్లాదిమందిలో ప్రవహిస్తూనే ఉంది.

( ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా)

గుండమల్ల సతీష్ కుమార్.

# ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ అక్రమాలను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ నేతలు...

### మరబోయిన రవి యాదవ్, సానే విజయకుమార్ రెడ్డి....

### జెవి కాలనీ పార్క్‌పై అక్రమ ఆక్రమణలు -- ప్రజా ఆస్తిని కాపాడాలి....

### పార్క్ మా హక్కు -- ఆక్రమణలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోం....




శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్ డివిజన్, గచ్చిబౌలి జెవి కాలనీ పార్క్‌పై జరుగుతున్న అక్రమ ఆక్రమణలను అడ్డుకోవాలని, బీఆర్ఎస్ నాయకులు మరియు స్థానిక ప్రజలు ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని శ్రీరామ్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ - పార్క్‌లోని ఒక భాగాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చడం, మరో భాగాన్ని వాహనాల పార్కింగ్‌గా వినియోగించడం, పెద్ద పెద్ద భవనాలు తమ బౌండరీ వాల్స్‌ను పార్క్‌లోకి చొచ్చుకురావడం. ఇవి అన్నీ పార్క్‌ను పూర్తిగా ఆక్రమించాలనే కుట్రకు నిదర్శనం అని ఆరోపించారు. "ప్రభుత్వానికి స్పష్టమైన ఉద్దేశం ఉంది - ఈ పార్క్ భూమిని పెద్ద బిల్డర్లకు అప్పగించి విక్రయించాలనే కుట్ర జరుగుతోంది!" అని తీవ్ర ఆరోపణలు చేశారు. "ప్రజా ఆస్తి అయిన ఈ పార్క్‌ను కాపాడటం మనందరి బాధ్యత. అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించాలి. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి!" అని గట్టిగా డిమాండ్ చేశారు. పార్క్‌ను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

# జెవి కాలనీ పార్క్ లను అభివృద్ధి చేసి ఆక్రమణలు తొలగించాలి..

### ప్రజల ఆస్తిని కాపాడాలి.. బి ఆర్ ఎస్ పార్టీ..



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : జెవి కాలనీ పార్క్ లను అభివృద్ధి చేసి ఆక్రమణలు తొలగించి ప్రజల ఆస్తిని కాపాడాలనీ శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్ డివిజన్, గచ్చిబౌలి జెవి కాలనీ లో గల పార్కులను అభివృద్ధి చేయాలని, పార్కులలో జరుగుతున్న ఆక్రమణలను అడ్డుకోవాలని, కోరుతూ బీఆర్ఎస్ నాయకులు స్థానిక ప్రజల సోమవారం రోజు నిరసన కార్యక్రమాన్ని శ్రీరామ్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ కాలని వాసుల వాకింగ్ కోసం, పిల్లలు ఆడుకోవడానికి, మహిళలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన పార్కులు నేడు అస్తవ్యస్థంగా తయారయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పార్క్‌లోని ఒక భాగాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చడం తో పాటు అక్కడ ఉన్న చెట్లు ఎండిపోయేలా చేసి ఓ భవన నిర్మాణ దారుడు పార్కు ప్రహరీ గోడను కొంచెం తొలగించడమే కాకుండా అందుకు సంబంధించిన ఇసుక, ఇనుప రాడ్లు, కంకర వేసుకొని వా చ్ మెన్ నివాసం కూడా ఏర్పాటు చేయడం దారుణమన్నారు. మరో పార్కులో వాహనాల పార్కింగ్‌గా వినియోగించుకుంటూన్నారని తెలిపారు.పెద్ద పెద్ద భవనాల తమ బౌండరీ వాల్స్‌ను పార్క్‌లోకి చొచ్చుకు వచ్చేలా నిర్మాణం చేపట్టడం చూస్తుంటే ఇవి అన్నీ పార్క్‌ను పూర్తిగా ఆక్రమించాలనే కుట్రకు నిదర్శనం అని ఆరోపించారు. ప్రభుత్వానికి స్పష్టమైన ఉద్దేశం ఉంది ఈ పార్క్ భూమిని పెద్ద బిల్డర్లకు అప్పగించి విక్రయించాలనే కుట్ర జరుగుతోందని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల ఆస్తి అయిన ఈ పార్క్‌లను కాపాడటం మనందరి బాధ్యత.అని, అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించాలనీ, ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని కోరారు. పార్కుల్లో మొక్కలు పెంచి, పచ్చదనాన్ని కాపాడి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని కోరారు.పార్క్‌ను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గడ్డ మహేష్, శ్రీకాంత్ యాదవ్, రవి సాగర్, సంజీవ రెడ్డి ,బాల గౌడ్,జైపాల్ రెడ్డి,ఆటో యూనియన్ అధ్యక్షుడు ప్రసాద్,భూపాల్ రెడ్డి,జగదీష్,శ్రీను, అశోక్, ,సురేష్,రాజేష్,నాగ, వీర బాబు గౌతమ్,భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతలపై అవగాహన కల్పించిన, మర్రిగూడ పోలీస్ శాఖ

**మర్రిగూడ ఏప్రిల్ 13 ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలంలోని వట్టిపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ శిరీష వాడ బిక్షమయ్య అధ్యక్షతన సోమవారం రోజున గ్రామపంచాయతీ పాలకవర్గం రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మర్రిగూడ పోలీస్ శాఖ వారు మాట్లాడుతూ గ్రామంలో మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు మరియు ఎలిమెంట్ లేకుండా లేకుండావాహనాలు నడపరాదు యువత మత్తు పదార్థాలకు బానిసై ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్షమయ్య, ఉప సర్పంచ్ లింగస్వామి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మనువాదుల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం.. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యండి జహంగీర్



**ఆలేరు ఏప్రిల్ 13 ప్రభాత సూర్య:** మనువాదుల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం రోజున ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో సిపిఎం పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో స్థానిక వై ఎస్ ఎన్ గార్డెన్‌లో భారత రాజ్యాంగ పరిరక్షణ - సవాళ్లు అనే అంశంపై పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అధ్యక్షతన సెమినార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యండి జహంగీర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను (పి ఎస్ యు ఎస్) కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టడం వల్ల దళిత, గిరిజన, బలహీన వర్గాలకు రాజ్యాంగబద్ధంగా లభించాల్సిన రిజర్వేషన్లు కనుమరుగవుతున్నాయని హెచ్చరించారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ చేయకపోవడం పీడిత వర్గాలకు చేస్తున్న ద్రోహమని పేర్కొన్నారు. 79 ఏళ్ల స్వతంత్ర భారతంలో నేటికీ కుల వివక్ష, అంటరానితనం వంటి రుగ్మతలు కొనసాగడం సిగ్గుచేటని అన్నారు. దళితులు, మహిళలు, మైనారిటీలపై దాడులు పెరగడం వెనుక మతోన్మాద శక్తుల ప్రోద్బలం ఉందని, రాజ్యాంగ స్ఫూర్తిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనస్మృతి తీసుకువచ్చి మళ్లీ బ్రాహ్మణీయ అగ్రకుల ఆధిపత్య రాజ్య స్థాపన కోసం కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని దానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం పీఠికలో సామ్యవాద, లౌకిక అనే పదాలను తొలగించాలని సాక్షాత్తు దేశ రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ప్రకటించడం వారి మతోన్మాద భావజాలానికి నిదర్శనం అన్నారు. రాజ్యం సర్వ మతాల సమానత్వంతో సాగాలని, కుల, మత వైషమ్యాలను పక్కన పెట్టి సామాజిక న్యాయం కోసం ఐక్యంగా పోరాడాలని తెలిపారు. భారత రాజ్యాంగం పరిరక్షణ ద్వారానే సామాజిక న్యాయం సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్ ,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మోరిగాడి రమేష్ ,కాంగ్రెస్ దళిత సంఘం నాయకులు శకిలం శ్రీనివాసులు, న్యూ డెమోక్రసీ నాయకులు గడ్డం నాగరాజు, ఇక్కిరి శ్రీనివాస్, సుధగాని సత్య రాజయ్య, నల్ల మాస తులసయ్య ,పిక్క గణేష్, ఘనగాని మల్లేష్ గౌడ్,బొప్పిడి యాదగిరి, చేన్న రాజేష్, సంఘీ రాజు, మధ్యబోయిన ఉప్పలయ్య, చౌడబోయిన యాదగిరి ,ఎండి మతిన్ ,ఎండి ఖలీల్, ఎండి అఖిల్, ఎండి బద్రుద్దీన్, ఎండి అప్సర్ ,కే .రాములు, బర్ల సిద్దులు, పిఎన్ఎం కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

**మిర్యాలగూడ మార్చి 13:-( ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ పట్టణంలో మార్చి 14 నుండి ప్రారంభమైన ఎస్ఎస్సి తరగతి పరీక్షలు సోమవారం ముగిశాయి. ఎప్పుడు లేని విధంగా ఈసారి ఎస్ఎస్సి పరీక్షలు సుమారు 30 రోజులపాటు జరిగిన విషయం పాఠకులకు విధితమే. మిర్యాలగూడలోని 12 పరీక్ష కేంద్రాల్లో ఎస్ఎస్సి పరీక్షలకు 12 కేంద్రాలలో 2,863 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా ఒక విద్యార్థి పరీక్షలకు రెండు నెలల ముందు మరణించడంతో పరీక్షలకు హాజరు కాలేదు. మిగిలిన 2862 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్షలు ఈ విధంగా జరిగాయి. సోమవారం సాంఘిక శాస్త్రం పరీక్షతో అన్ని పరీక్షలు పూర్తయ్యాయి. ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయని మండల విద్యాధికారి ధర్మానాయక్ తెలిపారు. పరీక్షలు ముగియడంతో విద్యార్థులు హుషారుగా ఒకరినొకరు పలకరించుకుంటూ ఫోన్ నెంబర్లు సేకరించుకుంటూ.. ఇంటర్ లో ఎంపీసీ, బైపిసి సబ్జెక్టులలో చేరే విషయం మాట్లాడుకున్నారు.





# ఉప్పల్ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు ..

**నగులూరి అశోక్ సుజాత సేవలు అభినందనీయం- వంగపల్లి అంజయ్య స్వామి..**

**ఆలేరు ఏప్రిల్ 13 ప్రభాత సూర్య:** హైదరాబాద్ ఉప్పల్ లోని ప్రముఖ దేవాలయం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రతినెల లోక కళ్యాణార్థం ఏకాదశి రోజున శ్రీ రమా సమేత సత్యనారాయణ స్వామి వ్రతం నిర్విరామంగా నిర్వహిస్తున్నారు, అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని సత్యనారాయణ వ్రత కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ఆలయ కమిటీ నిర్వాహకులు వంగపల్లి అంజయ్య స్వామికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు, అనంతరం డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ, అభయాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ నగులూరు అశోక్ సుజాత సేవలు అభినందనీయమని, ఆలయంలో ప్రతిరోజు విశేష పూజలు నిర్వహిస్తూ,భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తూ, ప్రజలను భక్తి మార్గం వైపు పయనించే విధంగా కృషి చేస్తున్న వారి సేవలు అభినందనీయమని అన్నారు, ఈ కార్యక్రమంలో శ్రీనివాసమూర్తి, సత్యనారాయణ సంధ్యారాణి, ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం జనరల్ సెక్రటరీ ఉప్పల రాజు స్వాతి, నగులూరి అశోక్ సుజాత, తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ఒక లక్ష 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ**



పటాన్చెరు, ఏప్రిల్ 13,ప్రభాత సూర్య : పటాన్చెరు నియోజకవర్గం బొల్లారంలో ఆపత్కాల సమయంలో నిరుపేదలకు ఆపన్న హస్తం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం డివిజన్ పరిధిలోని బీరప్ప బస్తీకి చెందిన కాజిం ఖాన్, బీరంగూడ డివిజన్ పరిధిలోని వందన పురి కాలనీకి చెందిన బండ ప్రభాకర్ లు మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన ఒక లక్ష 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పత్రాలను సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.లు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసిన బిజెపి నాయకులు...







**ఆలేరు ఏప్రిల్ 13 ప్రభాత సూర్య.. :** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో సోమవారం స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా నీటి తో శుద్ధిచేసి ముస్తాబు చేసిన బిజెపి నాయకులు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్ ,జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డేమాన్ నరేందర్. జిల్లా నాయకులు తునికి దశరథ, పసుపు నూరి వీరేశం, ఐడియా సముద్రాల శ్రీనివాస్, తోట మల్లయ్య, మల్ రెడ్డి నరసింహారెడ్డి, కటకం నందం, బడుగు జాంగిర్, అయిలి సందీప్ ,యెలగల వెంకటేష్ , సబ్బన సుభాష్ , కుడికాల మురళి, వెంకటేష్,చుక్క రాజు. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకు అంకితమైన సమాజ సేవకుడు పల్లా కిరణ్ కుమార్

**అనాధలకు అభాగ్యులకు పేదలకు నేనున్నానంటున్న భరోసా కల్పిస్తున్న పల్లా కిరణ్**

**ఖమ్మం కార్పొరేషన్ లో పలు డివిజన్ల లో రాజకీయాలను శాసించే సత్తా ఆయనకు సొంతం**

**నేడు ఆయన అభిమానులు సమక్షంలో జన్మదిన వేడుకలకు సిద్ధం**





**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఖమ్మంలో కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నేత ప్రజానాయకుడు పల్లా జాన్ రాములు అంటే ఖమ్మం నగరంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ పేరు తెలియని వారు ఉండరు. పల్లా జాన్ రాములు ఆదర్శ కమ్యూనిస్టుగా తన జీవితాంతం పేదలకు చేసిన సేవ అలాంటిది. అలాంటి తండ్రి కన్న కలలను సాకారం చేసేలా పేదలకు అండగా ఉంటున్నారు. ఆయన కుమారుడు పల్లా కిరణ్ కుమార్.నిత్యం తన వ్యాపారాలతో ఎంతో బీజీగా ఉన్నా తన తండ్రి పల్లా జాన్ రాములు నమ్మిన సిద్ధాంతాలతో పేద బడుగు బలహీన వర్గాలకు పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.పదవి ఉన్నా లేకున్నా పల్లా కిరణ్ నిత్యం ఖమ్మం నగరంలో ప్రజలకు పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజ సేవకుడు పల్లా కిరణ్ గా పేరు పొందారు. ఎవరికైనా కష్టం వచ్చినా సహాయం అవసరం వస్తే పల్లా కిరణ్ ని కలిస్తే పరిష్కారం చూపిస్తారనే భరోసా ని ఖమ్మంలోని పేదలకు అభాగ్యులకు కల్పిస్తున్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వందల మంది కరోనా భాధితులకు పేదలకు నిత్యవసరాలు బియ్యం కురగాయాలు పచ్చళ్ళు పంపిణీ చేశారు. ఉన్నత చదువులు చదివే స్తోమత లేని విద్యపై ఆసక్తి ఉన్న ఎంబిబిఎస్ ఇంజనీరింగ్ సీట్లు సంపాదించిన ఎంతోమంది పేద విద్యార్థులకు మీకు నేను అండగా ఉంటానని వారు ఫీజులు సైతం చెల్లించి వారి విద్య కోసం పల్లకిరణ్ ఆర్థిక సహాయం అందించారు. ఎంతోమంది పేద విద్యార్థుల ఉన్నత విద్యా కోసం ఆయన యొక్క సహాయ సహకారాలు అందిస్తున్నారు.విద్యార్థులకు ఇంజనీరింగ్ మెడిసిన్ డిగ్రీ పీజీ ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించే వారికి భరోసా కల్పిస్తున్నారు. గత ఏడాది ఖమ్మం నగరంలో మున్నేరు నది వరదకు నష్టపోయిన నిరాశ్రయులకు భాధితులకు జలగం నగర్ మోతీ నగర్ అగ్రహారం ధంసలాపురం ప్రాంతాలలో వందల మందికి నిత్యవసరాలు బియ్యం కూరగాయాలు బట్టలు పంపిణీ చేసి మరో సారి మానవత్వం చాటారు. ఖమ్మం నగరం లో ప్రతి ఏటా క్రిస్మస్ కు పేద క్రైస్తవులకు దుస్తులు నిత్యవరాలు పంపిణీ చేస్తారు. అంతేకాదు రంజాన్ మాసం పురస్కరించుకోని ముస్లిం మైనార్టీలకు బట్టలు సేమ్యా కిట్లు నిత్యవరాలు పంపిణీ చేసి ఇఫ్తార్ విందులు అటూ హిందు సోదరులు ఘనంగా జరుపుకునే వినాయకచవితి దేవీ నవరాత్రుల సంధర్భంగా వినాయకుని దుర్గా దేవి ల విగ్రహాలు ఇవ్వటం అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటుకు సహాయ సహాకారాలు అందిస్తూ అందరి వాడిలా ప్రజల మదిలో నిలుస్తున్నారు. యువత కోసం టెన్నిస్ ఫుట్ బాల్ క్రికెట్ టోర్నమెంటు లు నిర్వహించి యువతను క్రీడల్లో ప్రోత్సహిస్తున్నారు. కరోనా సమయంలో ఉపాధి కోల్పోయిన ప్రైవేటు ఉపాధ్యాయులకు నిత్యవసర సరుకులు పచ్చళ్ళు పంపిణీ చేసి వారిని ఆదుకున్నారు. తండ్రి పల్లా జాన్ రాములు జయంతి వర్ధంతుల సందర్భంగా రక్తదాన శిభిరాలు ఉచిత వైద్య శిభిరాలు కంటి వైద్య శిబిరాలు దంత వైద్య శిబిరాలు అన్నదానాలు వృద్ధాశ్రమాలలో వికలాంగులకు చేయుత నిచ్చే పలు కార్యక్రమాలు నిర్వహిస్తూన్నారు. ఖమ్మం నగరం వన్ టౌన్ టూ టౌన్ త్రీ టౌన్ లలో ప్రజలకు పల్లా జాన్ రాములు ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్సీ ఎన్నికల సంధర్భంగా ఓటర్ నమోదు సెంటర్లు ఏర్పాటు చేయటం. పాఠశాలల్లో అంగన్ వాడి కేంద్రాలలో విద్యార్థులకు పుస్తకాలు నోట్ పుస్తకాలు బ్యాగ్ లు పంపిణీ వంటివి నిర్వహిస్తున్నారు. ప్రమాదాలు జరిగిన సమయంలో పనికి వెళ్ళలేని పేద కార్మీకులకు వారికి అవసరమయ్యే బియ్యం నిత్యవసరాలు అందించటం హాస్పిటల్ కి వెళ్ళి ఖరీదైన వైద్యం పొందలేని వారికి ఆర్థికంగా ఎంతో మందికి సహాయ సహాకారాలు అందిస్తూ ఖమ్మం నగరంలో నిత్యం పలు సమాజీక సేవా కార్యక్రమాలలో పల్లా కిరణ్ తనదైన ముద్ర వేసుకున్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో చాలా డివిజన్ లలో ప్రధాన రాజకీయ పార్టీల గెలుపోటములను ప్రభావితం చేసే సత్తా ఆయనకు ఉంది.గత కార్పొరేషన్ ఎన్నికల్లో ఆయన మద్దతు తెలిపిన అభ్యర్థులను గెలిపించి సత్తా చాటారు. ఆయనకు ఆయన కుటుంబానికి ప్రత్యేకమైనటువంటి అభిమానులు సైతం పలు డివిజన్లలో ఉన్నారు. ఖమ్మంలో నిజమైన సామాజిక సేవకుడిగా పల్లా కిరణ్ పొందుతున్నారు. నేడు పల్లా కిరణ్ జన్మదినం పురస్కరించుకొని ఖమ్మం నగరంలో పలుచోట్ల ఆయన అభిమానులు ఘనంగా జన్మదిన వేడుకలకు సిద్ధం చేస్తున్నారు.

# జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల స్థలాన్ని కాపాడాలి

**పూర్వ విద్యార్థుల వినతిపత్రం -- పాఠశాల పునర్నిర్మాణానికి హామీ**






**పటాన్‌చెరు, ఏప్రిల్ 13:ప్రభాత సూర్య :** పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థలాన్ని రక్షించాలని పూర్వ విద్యార్థులు కోరారు. 1995 సంవత్సరం విద్యార్థులు కలిసి సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి బైండ్ల కుమార్ మాట్లాడుతూ, దశాబ్దాల చరిత్ర కలిగిన పాఠశాల ఆస్తులను, భవనాలను అర్ధరాత్రి సమయంలో రహస్యంగా కూల్చివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. పాఠశాల స్థలాన్ని రక్షించేందుకు వెంటనే ప్రహరీ గోడ నిర్మించి, అదే ప్రదేశంలో తిరిగి పాఠశాలను నిర్మించాలని కోరారు. వినతిపత్రంపై స్పందించిన కలెక్టర్, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన వికాస సమితి అధ్యక్షుడు విజయకుమార్, పూర్వ విద్యార్థులు విష్ణు, ప్రభు, బాలకుమార్, బాలకృష్ణ, శంభారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గట్టుప్పలలో చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం

**గట్టుపల్ ప్రభాత సూర్య ఏప్రిల్. 13:**గట్టుప్పల మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో నిత్యం పరిసర గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు.చలివేంద్రం ఏర్పాటు చేసిన పద్మశాలి యువజన సంఘం సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పున్న కిషోర్,గంజి కృష్ణయ్య, తిరందాసు రాములు,చెరిపల్లి సత్తయ్య,గంజి రాములు,కొంగరి కోటయ్య,కర్నాటి అబ్బయ్య,కర్నాటి వెంకటేశం,బావండ్ల శ్రీనివాస్,పున్న ఆనంద్,చిలుకూరి జగన్,అంజయ్య,నరేంద్రం కృష్ణ,ఏలె శివ శంకర్,పిశికె రాంబాబు,చెరిపల్లి నగేష్, చిలువేరు అయోధ్య,పగిళ్ళ హనుమంతు కొనసాగుతున్నారు.

# చదువు మాత్రమే కాదు... సదుపాయాల్లోనూ హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ టాప్..!

**“నేషనల్ స్కూల్ అవార్డు సమిట్--2026”లో బెస్ట్ ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ం గుర్తింపు**

**అనంతపురం, ఏప్రిల్ 13(ప్రభాత సూర్య):** అనంతపురం జిల్లాలోని హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు సాధించింది. 2026 సంవత్సరానికి గాను నిర్వహించిన “నేషనల్ స్కూల్ అవార్డు సమిట్”లో ఈ పాఠశాల బెస్ట్ ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ అవార్డును అందుకుంది. బెంగళూరులో జరిగిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాఠశాల మేనేజ్‌మెంట్ ప్రతినిధి పి. ప్రతాప్ రెడ్డి అవార్డును స్వీకరించారు. దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల మధ్య ఈ అవార్డు సాధించడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పాఠశాల ఆధునిక సదుపాయాలు అందిస్తోంది. డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా వసతులు, సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికితీసే దిశగా కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ అంశాలే ఈ అవార్డు సాధనకు ప్రధాన కారణాలుగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉత్తమమైన విద్యా వాతావరణం కల్పించడం మా లక్ష్యం. ఈ అవార్డు మా కృషికి గుర్తింపుగా భావిస్తున్నాం” అని జీఎం రామసుబ్బారెడ్డి, ఏజీఎం శంకర్ నారాయణ తెలిపారు. ఈ విజయంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.



# రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి జిల్లాలో నెంబర్1గా నిలిచిన ఎస్సార్ జూనియర్ కళాశాల...

**ఆలేరు ఏప్రిల్ 13 ప్రభాత సూర్య:** తెలంగాణ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వెలువర్చిన 2026ఫలితాల్లో భాగంగా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ఎస్ఆర్ జూనియర్ కళాశాల రికార్డు స్థాయిలో ర్యాంకులు సాధించిందని ప్రిన్సిపాల్ కమటం రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు కేవలం అక్షరం లోనే కాదు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అందులో ముఖ్యంగా విద్యారంగంలో ముందుండాలనే దృఢ సంకల్పంతో ఎస్ ఆర్ కళాశాల పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ కార్పొరేట్ స్థాయి మార్కులు సాధించడం కేవలం ఎస్ ఆర్ కే సాధ్యం అన్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ, గెలవాలని తపన విద్యార్థులు కల్పించడం లో ఉపాధ్యాయ పాత్ర కీలకమన్నారు. విద్య ద్వారా ఉపాధి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఒకేషనల్ విభాగంలో ఫలితాలు ఎం ఎల్ టి మొదటి సంవత్సరంలో బల్ల శివప్రసాద్ 500 కి 463, ద్వితీయ సంవత్సరంలో పసుపుల తేజ1000కి 964 మార్కులు సాధించి జిల్లా మొదటి స్థానంలో నిలిచారు. ఎం పి హెచ్ డబ్ల్యు మొదటి సంవత్సరంలో ఇంజ చరిత 500 కి 456, కట్కూరు సాత్విక 431 మార్కులు సాధించి జిల్లా మొదటి స్థానంలో నిలిచారు. దీఖూజ మొదటి



సంవత్సరం లో భీమగాని రిషిక 440కి 429 మార్కులు సాధించి జిల్లా మూడవ స్థానంలో నిలిచారు. వీూజ ద్వితీయ సంవత్సరంలో కందుల మహేష్ 1000 కి 955, ప్రథమ సంవత్సరంలో మహంకాళి ఉదయ్ 470కి 424 మార్కులు సాధించి కళాశాల మొదటి స్థానంలో నిలిచారు. జజుజ రెండవ సంవత్సరంలో కలకుంట్ల చింటూ 1000 కి 898, బడే ప్రీతి 878 మార్కులు సాధించి కళాశాలలో మొదటి స్థానంలో నిలిచారు. ఈటి ( ఎలక్ట్రికల్ టెక్నీషియన్) ద్వితీయ సంవత్సరంలో అంబెపు నిఖిల్ 1000 కి 963 మార్కులు సాధించి రాష్ట్ర ఆరవ స్థానాన్ని దక్కించుకున్నాడు. మొదటి సంవత్సరంలో గుంద్రాజ్ విష్ణువర్ధన్ రాజు 500 కి 434 మార్కులు సాధించి జిల్లా మొదటి స్థానంలో నిలిచాడు. రాష్ట్ర జిల్లా మండల ర్యాంకులు సాధించిన విజేతలందరినీ కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపల్ కమటం రమేష్, ఉపాధ్యాయ బృందం సింగం అనిల్ కుమార్, ఆలేటి సత్యనారాయణ, చుక్క కృష్ణ, సంధిల రాజు, గొర్ల సిద్ధిరాజు తదితరులు ఘనంగా అభినందించారు.

# భట్రాజులు అన్ని రంగాల్లో చైతన్యవంతులు కావాలి

**సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతా రామరాజు పిలుపు**

**మేడ్చల్ జిల్లా (పడమర) శాఖ భట్రాజు సంఘం అధ్యక్ష,కార్యదర్శులు గా కూరపాటి కరుణాకర్ రాజు,లోలబట్టు కృష్ణంరాజు లు ఎన్నిక**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13 (ప్రభాత సూర్య):** రాష్ట్రంలోని భట్రాజు కులస్తులు అన్ని రంగాలలో చైతన్యవంతులు కావాలని ఆ దిశగా ముందడుగు వేద్దామని ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లేపల్లి సీతా రామరాజు పిలుపునిచ్చారు.మేడ్చల్ జిల్లా (పడమర) శాఖ సర్వసభ్య సమావేశం - ఎన్నికలు నియోజకవర్గ పరిది సూరారం లోని కృషి హై స్కూల్ లో జిల్లా అధ్యక్షుడు కూరపాటి కరుణాకర్ రాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన తోపాటు ఎన్నికల అధికారిగా వ్యాసభట్టు బాలరాజు,పరిశీలకులు గా ఇండివర్ రాజు,దశరథ దురేందర్ రాజు లు వ్యవహరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిత విద్వాంసులుగా పేరున్న తమ కులస్తులపై కొంతమంది అజ్ఞానులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా కులస్తులందరూ ఏకమై న్యాయం జరిగే వరకు పోరాడుదామని వ్యాఖ్యానించారు.సామాజిక రాజకీయ రంగాలలో ప్రత్యేక స్థానం సంపాదించి భవిష్యత్తులో భట్రాజుల సత్తా చాటుదామని ధైర్యం చెప్పారు..భట్రాజు సంఘ భలోపేతానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పేర్కొన్నారు.భట్రాజు అంటే సమాజంలో ఒక బాధ్యత గల పౌరుడిగా ఎదగాలన్నారు.. నూతనంగా ఎన్నికైన మేడ్చల్ జిల్లా భట్రాజు సంఘ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించి అభినందించారు. వరుసగా ఏకగ్రీవంగా మూడోవ సారి జిల్లా అధ్యక్షులు గా నియమితులైన కూరపాటి కరుణాకర్ రాజు మాట్లాడుతూ భట్రాజు ఫెడరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి వ్యక్తిగత రుణాలివ్వాలని,పాలక మండలి ఏర్పాటు చేయాలని,తమ కులస్తులు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై శిక్షించే విధంగా బీసీ అట్రాసిటీ చట్టం తెలంగాణ రాష్ట్రం తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.త్వరలోనే మహిళా విభాగాన్ని,యువజన విభాగాన్ని ఎన్నుకొనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంఘం సాహితి కార్యదర్శి చక్రాల రేవతినంద్ భట్,మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి ప్రతికంతం సావిత్రి,తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ జిల్లా పడమర శాఖ నూతన కార్యవర్గం**

అధ్యక్షులుగా కూరపాటి కరుణాకర్ రాజు,కార్యనిర్వాహక అధ్యక్షులుగా కాంచనపల్లి శ్రీకాంత్ రాజు,ప్రధాన కార్యదర్శిగా లోలబట్టు కృష్ణంరాజు ,ఉపాధ్యక్షులుగా తంగెళ్ల రాధాకృష్ణ భట్,వి.వి. రాఘవరాజు,కేశిపెద్ది వెంకటేశ్వరరాజు,వేమరాజు శేషంరాజు,బాహటం కృష్ణార్జున రాజు,సంయుక్త కార్యదర్శులుగా కూరపాటి శ్రీ రామరాజు (రాజు శ్రీరామ్),మొగసాటి సుధీర్ కుమార్ రాజు,వీణా వీరంరాజు,పైడికొండల జనార్ధన్ రాజు,కోశాధికారిగా చక్రహరి శ్రీనివాస రాజు,కార్యనిర్వాహక కార్యదర్శి గా పోరంకి శ్యాంప్రసాద్ రాజు,ప్రచార కార్యదర్శులుగా సరస్వతి నరేందర్ రాజు,బట్టు ప్రవీణ్ రాజు,క్రీడా కార్యదర్శిగా ఉదయభాను రామకృష్ణ రాజు,సాంస్కృతిక కార్యదర్శిగా ఉడుమూడి మధువర్మ,తో పాటు కార్యవర్గ సభ్యులుగా ఉడుమూడి సత్యవాణి,మరి కొందరు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు ధ్రువీకరించారు.

# గోగువారిగూడెం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 13:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ రేఖల మమత ఆదేశాల మేరకు ఈనెల 9-నుండి 23 వరకు నిర్వహిస్తున్న పోషణ పక్వాడాలో సోమవారం చిల్లపురం సెక్టర్ పరిధిలోగల గోగువారిగూడెం -2 అంగన్వాడీ కేంద్రంలోఒక శిశువుకు 1000 రోజుల కార్యక్రమంపై సమావేశం నిర్వహించి సూపర్ వైజర్ వాణి మాట్లాడుతూ బిడ్డకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలన్నారు.అంగన్‌వాడీ కేంద్రంలో టీహెచ్ఆర్, గ్రోత్ మానిటరింగ్, కౌన్సెలింగ్ ఉచితంగా దొరుకుతాయని అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు కార్యక్రమంలో సూపర్ వైజర్ వాణి, అంగన్వాడీ టీచర్స్ బంధనకంటి ఝాన్సీ, రాణి, హెల్పర్స్ రమణమ్మ, వీబీకే యశోద, స్వాతి, గర్భిణీలు బాలింత తల్లులు, కిషోర బాలికలు పాల్గొన్నారు





# విద్యుత్ ఆర్టిజన్ , పీస్ రేట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి :మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మిర్యాలగూడ ఏప్రిల్ 13:-( ప్రభాత సూర్య):** ఆర్టిజన్, పిస్ రేట్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే, మిర్యాలగూడ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి నల్లమోతు భాస్కర్ రావు కోరారు. మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ కార్యాలయ పరిధి విద్యుత్ ఆర్టిజన్, పీస్ రేట్ కార్మికుల నిరవధిక సమ్మె సోమవారం ఆరవ రోజు సోమవారం డివిజన్ ఆర్టిజన్ ఉద్యోగుల టివిఎఇ జేఏసీ ఆధ్వర్యంలో సిబ్బంది తమ విధులు బహిష్కరించి విద్యుత్తు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని, ఎపిఎస్ఇబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరారు. విద్యుత్ సంస్థలో అన్ని రకాల అర్హతలు కలిగి ఉండి కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారిని సంస్థలో విలీనం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దుండిగాల అంజయ్య, కౌన్సిలర్ ఎర్రమల్ల దినేష్, మిర్యాలగూడ హాలియా సబ్ డివిజన్ నాయకులు బైరం అశోక్, వల్లంపట్ల మధు, గాలిబ్ సాబ్, ఆనంద్, లలిత, సరిత పాల్గొన్నారు.



# వేములపల్లి లో రోడ్ సేఫ్టీ గ్రామసభలు

**ఎస్సై డి.వెంకటేశ్వర్లు**

**వేములపల్లి, ఏప్రిల్ 13 ప్రభాత సూర్య న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణకు నిర్వహిస్తున్న Arrive Alive Road Safety Week లో భాగంగా వేములపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం రోడ్ సేఫ్టీ గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మార్వో, ఎంపీడీవో, సర్పంచులు, గ్రామ సెక్రటరీలు, జి పి ఓ లు, అంగన్‌వాడి, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేశారు. గ్రామస్తులతో రోడ్డు భద్రతపై ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా నాఎ-2 రహదారి పరిసర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, ఉపయోగంలో లేని గోడలను శుభ్రపరచడంతో పాటు రోడ్డు పక్కన పెరిగిన పొదలను తొలగించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని అధికారులు సూచించారు.

# యువతకు రహదారి భద్రతపై అవగాహన సర్పంచ్ కంతి మధు



**ఆలేరు, ఏప్రిల్ 13 ప్రభాత సూర్య:** ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో యువతకు మరియు వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. సోమవారం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన రోడ్డు భద్రత గ్రామసభలో గ్రామ సర్పంచ్ కంతి మధు ముఖ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ స్వప్న ఆధ్వర్యంలో గ్రామస్తులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలనే ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు వాహనాలు నడపకూడదని సూచించారు.అలాగే రహదారి నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్‌లను గౌరవించడం, రహదారిపై ఎడమ వైపున ప్రయాణించడం వంటి నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.యువత రహదారి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, శిక్షణ పొందిన వారు మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. యువతలో భద్రతా చైతన్యం పెంపొందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూడల శ్రీధర్ గౌడ్, గ్రామ సెక్రటరీ స్వప్న, డాక్టర్ అనుజ, ఆశా వర్కర్ సరిత, వీబీకే సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ 20 శాతం సబ్ ప్లాన్ నిధులను వెంటనే అమలు చేయాలి-

**మైనార్టీ హక్కుల ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ యూసుఫ్**



**నల్గొండ ప్రభాత సూర్య:** ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం మైనార్టీలకు విద్యా ఉపాధి రాజకీయాల్లో 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి మైనార్టీ హక్కుల వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ యూసుఫ్ అన్నారు. నల్గొండ పట్టణ కేంద్రంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 80 శాతం ముస్లిం మైనార్టీ కుటుంబాలు కటికదారిద్యాన్ని అనుభవిస్తున్నారు సాధారణంగా జీవన అవసరాలకు తీర్చి ఆదాయ వనరులు ఉపాధి మార్గాలు లేక బతుకు భారమై అర్ధాంతరంగా చాలిస్తున్నారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానము లేకపోవడంతో 80 శాతం యువకులు తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారు ముస్లిం మైనార్టీ జీవితాల్లో వెలుగులు నింపేందుకు తక్షణం ప్రభుత్వపరంగా చర్యలు చేపట్టాలని కోరుచున్నాము 20వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను వెంటనే ఈ ఆర్థిక సంవత్సరంలో అమలు చేయాలి ప్రస్తుతం మిగిలిన ఉన్న వక్ఫ్ బోర్డు భూములు నిరుపేద ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం పంపిణీ చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించాలి ఎస్సీ ఎస్టీ మైనార్టీ చట్టం అమలు చేయాలి ప్రైవేట్ విద్యాసంస్థలు ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉచితంగా సీటు లేదా ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని అందుకు సంబంధించిన ప్రభుత్వం వెంటనే జీవోను తీసుకురావాలని అన్నారు ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం మైనారిటీ యువతకు బ్యాంకు సంబంధం లేకుండా వంద శాతం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ముస్లిం మైనార్టీ హక్కుల ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ యూసుఫ్ అన్నారు ముస్లిం మైనారిటీ నిరుద్యోగ యువతకు 5000 రూపాయలు నిరుద్యోగ భృతి కల్పించాలని కోరారు.



## ఎస్సై కృష్ణయ్య ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

### "అరైవ్ అలైవు" అవగాహన సదస్సు



**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (ఏప్రిల్ 13)ప్రతినిధి :** 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాలిక లో భాగంగా"అరైవ్ అలైవ్" కార్యక్రమం ను మాడుగులపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు రోడ్డు భద్రత గ్రామసభ ను ప్రతి గ్రామ పోలీసు అధికారి తమకు కేటాయించిన గ్రామాలలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించరు. ఆయా గ్రామాలలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, నివారణ చర్యలు ట్రాఫిక్ నియమా నిబంధనలు పాటించడం యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పించడం జరిగినది.గ్రామసభ ల సందర్భంగా, రోడ్డుకు ఇరు పక్కనగల కంపచెట్ల తొలగింపు, గుంతల పూడ్చివేత, వీధి దీపాల ఏర్పాటు, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, హెల్మెట్స్ తప్పనిసరి గా ధరించాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తీర్మానాలను చేయడం జరిగినది, గ్రామ సభల సందర్భంగా విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ లను కూడా ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంఆర్ఓ,సరోజినీపావని సర్పంచ్,ఆరూరి నరేష్ ఎస్ఐ కృష్ణయ్య ప్రభుత్వాన్ని శాఖల సంబంధించిన అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు యువకులు హాజరయ్యారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ నుండి కింద పడి అమ్రు మృతి

### మృతదేహాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్రావు





**మిర్యాలగూడ ఏప్రిల్ 13:-( ప్రభాత సూర్య) :** దామరచర్ల మండలం కేజేఆర్ కాలనీకి చెందిన దానవత్ అమ్రు సోమవారం ఉదయం ధాన్యం ట్రాక్టర్‌ను తీసుకుని కేజేఆర్ కాలనీ నుండి మిర్యాలగూడకు వస్తుండగా మార్గమధ్యంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ నుంచి కిందపడిపోయి మరణించాడు. జరిగిన సంఘటనపై వాడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటన తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.అమ్రు మృతి పట్ల భాస్కర్ రావు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్ద ఉన్నారు.

## రాత్రి 11గంటల వరకు హోటళ్లు తెరచేలా అనుమతినివ్వాలి

### సబ్ కలెక్టరేట్ లో వినతి



మిర్యాలగూడ , ఏప్రిల్ 13:- (ప్రభాత సూర్య ) మిర్యాలగూడ పట్టణ హోటళ్లు, తినుబండారాల బండ్ల వ్యాపారులు రాత్రి 11 గంటల వరకు వ్యాపారం చేసుకునే అనుమతినివ్వాలని యజమానులు, చిరు బండి వ్యాపారులు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ చాంద్ పాషాకు వినతిపత్రం సమర్పించారు. వారు రాత్రి సమయంలో 10 గంటల వరకే వ్యాపారం చేసుకోవాలని పోలీసులు అంటున్నారని దీంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. రాత్రి 10 నుండి 11 గంటల వరకు సమయం పెంచాలని కోరారు. ముందుగా అనేక కర్రీ పాయింట్లు, హోటల్లో మూసి వేయడంతో కూరలు, అన్నం పారేయడం జరుగుతున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం అంటున్నారు గానీ పేదలను ఇబ్బందులు చేయడం తగదని ఒక గంట సమయం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంఐఎం నల్గొండ జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫారుక్ బీసీజాక్ కో కన్వీనర్ సయ్యద్ మోసిన్ బీఎంపీ పట్టణ అధ్యక్షుడు. నాగేశ్వరావు యాదవ్, బీసీజాక్ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు వసంత్ కుమార్, వసీం పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో అంబేద్కర్ జయంతి వేడుకలను సంఘాల సమన్వయంతో విజయవంతం చేద్దాం: ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ ఏప్రిల్ 13:-( ప్రభాత సూర్య):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించేందుకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగా సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులతో ఎమ్మెల్యే ప్రత్యేక సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఏడాది నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా? నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, శాసనమండలి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే బిఎల్ఆర్ వెల్లడించారు. సమావేశంలో ఎమ్మెల్యే ప్రతి ఒక్కరి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు కేవలం ఒక్క వర్గానికి పరిమితం కావని, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి ఆయన వేసిన పునాదులే నేడు మనకు మార్గదర్శకాలని కొనియాడారు.రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు కలిసికట్టుగా ఉండి జయంతి వేడుకలను అత్యంత వైభవంగా, విజయవంతం చేయాలని ఆయన కోరారు. సాధారణంగా ఉత్సవాల నిర్వహణలో ఎమ్మెల్యే స్వయంగా పిలిచి, ప్రజా సంఘాల అభిప్రాయాలను సేకరించడంపై నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చొరవను అభినందిస్తూ, వేడుకల విజయవంతానికి తమ వంతు సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు.? సమావేశంలో దిలావర్పూర్ సర్పంచ్లు బెజ్జం సాయి, సిద్ధునాయక్, డాక్టర్ జె రాజు, మాలమహా నాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపలి రవి, ముళ్లగిరి కాంతయ్య, కౌన్సిలర్లు కొమ్ము శ్రీనివాస్, ద్రైద సోమసుందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహబూబ్అలీ, బిసి విద్యుత్ ఉద్యోగ సంఘం నేతలు మారం శ్రీనివాస్, ఎస్సి వెల్ఫేర్ నేత మాద్గుల శ్రీనివాస్, డి.నాగునాయక్, ఉబ్బపల్లి కాశయ్య, ఎస్కె జానీ వివిధ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జలియన్ వాలా బాగ్ అమరవీరులకు ఎంసీపీఐయు ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి




**మిర్యాలగూడ ఏప్రిల్ 13:-( ప్రభాత సూర్య)** మిర్యాలగూడ పట్టణం అంబేద్కర్ విగ్రహం దగ్గర సోమవారం జలియన్ వాలా బాగ్ అమరవీరులకు ఎంసీపీఐయు ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాఐకెఫ్ రాష్ట్ర అధ్యక్షులు మట్టయ్య ఎంసీపీఐయు జిల్లా కార్యదర్శి సైదమ్మ, ఎ ఐఎఫ్టివై రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశి ఎఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి భరత్ మాట్లాడుతూ 1919 ఏప్రిల్ 13 వ తేదీన రౌలత్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ మరియు దేశ స్వాతంత్ర్య ఉద్యమ కార్యకర్తలు సైఫుద్దీన్ స్విచ్లు, సత్యపాల్ అరెస్టులను నిరసిస్తూ నాటి బ్రిటిష్ పంజాబ్ లోని అమృతసర్ జలియన్ వాలా బాగ్ పార్కులో పంజాబ్ ప్రజల నూతన సంవత్సరం బైషాఖి ఉత్సవాలు సందర్భంగా జలియన్ వాలా బాగ్ పార్కులో సమావేశమైన ప్రజలపై నాటి బ్రిగేడియర్ జనరల్ ఆర్ఇహెచ్, డయ్యర్ బ్రిటిష్ ఇండియన్ ఆర్మీ కి చెందిన గుర్కా, సిక్కు పదాతి దళ రెజిమెంట్లతో ప్రజలను చుట్టూముట్టి కాల్పులు జరపారన్నారు. బ్రిటిష్ పాలకులు తన మిల్ట్రీ తో జలియన్ వాలా బాగ్ పార్క్ లో సమావేశం ఐతున్న ప్రజలపై విచ్చలవిడిగా తమ దగ్గర ఉన్న మందు గుండ్ల సామాగ్రి అయిపోయేంత వరకు కాల్పులు జరపారన్నారు. పార్కులో ఉన్న బావిలో ఆత్మ రక్షణకు ప్రజలు దూకి చనిపోయినారని కాల్పుల్లో సుమారు 379 నుంచి 1500 మంది ప్రజలు మరణించినట్లుగా 1200 మంది గాయపడినట్లుగా ఆనాటి సమాచార మాధ్యమాల ద్వారా తెలిసిందన్నారు. దాడికి తన దళాలను ఉసి గొల్పాడన్నారు. డయ్యర్ సైన్యం నిరాయుదులైన ప్రజల పై విచ్చలవిడిగా కాల్పులు జరిపాడన్నారు. నాటి నియంతృత్వ పద్ధతులకు మద్దతుగా నేటి కేంద్ర పాలకులు అమెరికా సామ్రాజ్య వాద దేశాల దోపిడీకి వత్తాసు పలుకుతూ, దేశ సార్వభౌమత్వం ను, స్వయంపోషక ఆర్థిక విధానాన్ని సామ్రాజ్యవాద కార్పోరేట్ శక్తుల ముందు మోకరిల్లి దేశభక్తిని, కోల్పోయిన తీరు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఏప్రిల్ 13 జలియన్ వాలా బాగ్ దురాగతానికి వ్యతిరేకంగా సామ్రాజ్యవాద వ్యతిరేక దినంగా ఎంసీపీఐయు కేంద్ర కమిటీ పిలుపుమేరకు దేశంలో రాష్ట్రంలో జిల్లాలలో అన్ని ప్రాంతాలలో సామ్రాజ్యవాద వ్యతిరేక దినంగా జరపాలన్నారు. కార్యక్రమంలో కిరణ్, మోహన్ నాయక్, వీరన్న, రవీందర్, మల్లమ్మ, మాధవి పాల్గొన్నారు

# గమ్యస్థానానికి సురక్షితంగా చేరుదాం: సైబరాబాద్ సీ.పీ. డా. ఎం. రమేష్....





**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రతి వాహనదారుడు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలనే ఉన్నత లక్ష్యంతో సైబరాబాద్ పోలీసులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని గచ్చిబౌలిలో సోమవారం నాడు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ స్వయంగా పాల్గొని ద్విచక్ర వాహనదారులు, పాదచారులు మరియు ఇతర వాహనదారులతో నేరుగా ముచ్చటించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ మాట్లాడుతూ... రక్తసిక్తమైన రోడ్లను చూడటం పోలీసులకు ఏమాత్రం ఇష్టం లేదని, ప్రతి పౌరుడు క్షేమంగా తమ ఇంటికి చేరుకోవడమే తమ మొదటి ప్రాధాన్యతని స్పష్టం చేశారు. అంబులెన్సులు అవసరం లేని రోడ్డు వ్యవస్థను నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.ద్విచక్ర వాహనదారుల భద్రత గురించి సీపీ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, హెల్మెట్ ధరించడం కేవలం ఒక నిబంధన మాత్రమే కాదని, అది ప్రాణ రక్షణ కవచమని గుర్తుచేశారు. కేవలం హెల్మెట్ పెట్టుకుంటే సరిపోదని, దాని స్ట్రాప్ (బెల్ట్) తప్పనిసరిగా బిగించాలని, లేనిపక్షంలో అది ప్రమాద సమయంలో ఎగిరిపోయి రక్షణ కల్పించలేదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుండా, వెనుక కూర్చునే వారు మరియు 4 సంవత్సరాల పైబడిన పిల్లలు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అదేవిధంగా కార్లలో ప్రయాణించే వారందరూ, డ్రైవర్‌తో సహా సీటు బెల్టు ధరించడం వల్ల ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చని వివరించారు.రోడ్డు ప్రమాదాలను నివారించడంలో 'డిఫెన్సివ్ డ్రైవింగ్' (రక్షణాత్మక డ్రైవింగ్) కీలక పాత్ర పోషిస్తుందని కమిషనర్ పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన డ్రైవర్లు కూడా పొరపాట్లు చేసే అవకాశం ఉన్నందున, పరిసరాలను నిరంతరం గమనిస్తూ, ప్రమాదాలను ముందుగానే ఊహించి వాహనాన్ని నియంత్రించడమే డిఫెన్సివ్ డ్రైవింగ్ అని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించేటప్పుడు రిఫ్లెక్టివ్ దుస్తులు ధరించాలని, చిన్న రోడ్ల నుండి ప్రధాన రహదారుల్లోకి వచ్చేటప్పుడు ఇరువైపులా గమనించాలని సూచించారు. రోడ్డుపై వెళ్లే చిన్నపిల్లలు, వృద్ధులు మరియు పాదచారుల పట్ల వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.అతివేగం మరియు మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. పాదచారులు జంక్షన్ ల వద్ద పోలీస్ సిబ్బంది సహకారంతో జాగ్రత్తగా రోడ్డు దాటాలని సూచించారు. వేగం పెరిగే కొద్దీ ప్రమాద తీవ్రత పెరుగుతుందని, పాఠశాలలు, ఆసుపత్రులు మరియు కూడళ్ల వద్ద వేగ పరిమితిని తప్పక పాటించాలని సూచించారు. మద్యం లేదా మాదకద్రవ్యాల ప్రభావంతో వాహనం నడపడం ఆత్మహత్యాసదృశ్యమని, అలాగే అలసటతో ఉన్నప్పుడు ప్రయాణించవద్దని సూచించారు. సుదీర్ఘ ప్రయాణాలు చేసే వారు ప్రతి 2 గంటలకు ఒకసారి విరామం తీసుకోవడం వల్ల ఏకాగ్రత దెబ్బతినకుండా ఉంటుందని తెలిపారు. భారీ వాహనాలు రహదారికి ఎడమ వైపున మాత్రమే ప్రయాణించాలని, ఆకస్మికంగా ఓవర్ టేక్ చేయకూడదని హెచ్చరించారు.చివరగా, రోడ్డుపై వాహనదారులు ప్రదర్శించే క్రమశిక్షణ మరియు సత్ప్రవర్తన ప్రమాదాలను గణనీయంగా తగ్గిస్తాయని సీపీ పేర్కొన్నారు. కోపం, అసహనం వంటి భావోద్వేగాలు డ్రైవింగ్‌పై ప్రభావం చూపుతాయని, తోటి ప్రయాణికులతో, చిరునవ్వు తో మర్యాదగా మెలగాలని సూచించారు. అనవసరంగా హారన్ మోగించి ఇతరులను ఇబ్బంది పెట్టవద్దని, వాహనానికి వాహనానికి మధ్య సురక్షిత దూరాన్ని పాటించాలని కోరారు. ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహించనున్న ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం రావాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను స్వచ్ఛందంగా పాటిస్తూ సురక్షిత ప్రయాణాన్ని సాగించాలని సీపీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ ఐపీఎస్, ట్రాఫిక్-1 డీసీపీ రంజన్ రతన్ కుమార్, ట్రాఫిక్-1 అదనపు డీసీపీ హనుమంతరావు, మాధాపూర్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే గచ్చిబౌలి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సురేష్, రాయదుర్గం ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ హనిమిరెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు మొదలగువారు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.